# కరీంనగర్ వార్త



కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

బుధవారం 9, ఆగష్టు 2023 16 పేజీలు


## బ్యాంకర్లు రుణాల లక్ష్యాలను చేరుకోవాలి



2లో...

-చిన్న చిన్న కారణాలతో రుణాలను తిరస్కరించవద్దు

-జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపాల్

*కరీంనగర్ ప్రభాతవార్త:*

బ్యాంకర్లు ప్రజలకు అందించే రుణాల్లో నిర్దేశంచబడిన లక్ష్యాలను చేరుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో జూన్ త్రైమాసకం వరకు జరిగిన ప్రగతిపై బ్యాంకర్లతో డిసిసి, డిఎల్ఆర్‌సి సమీక్షా సమావేశం నిర్వహించారు.

## అందరికీ బీసీబంధు ఇచ్చే...

# బాధ్యత నాది

వివరాలు 2 లో..



- మొదటి విడతలో 600 మంది లబ్దిదారులకు..
- జిల్లాలో 10 వేల దరఖాస్తులు...ఈ పథకం నిరంతర ప్రక్రియ
- ఎన్నికల్లో మందు పోయను..పైసలు ఇవ్వ..
- మీ దయ ఉంటే మళ్ళీ గెలుస్తా...మంచిగా సేవ చేస్తా...

రాష్ట్ర మున్సిపల్, ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామరావు

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త :

జిల్లాలో బిసీ బందు విడతల వారిగా అందరికి ఇచ్చే బాధ్యత నాదేనని, మొదటి విడతలో 600 మంది లబ్దిదారులకు చెక్కులను పంపిణీ చేస్తున్నట్లు రాష్ట్ర మున్సిపల్, ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామరావు తెలిపారు. మంగళవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గాల్లో బిసీ, ఎంబిసీ కుల వృత్తులకు ఒకలక్ష రూపాయల గ్రాంట్ రూపంలో 600 మంది లబ్దిదారులకు..

## జీవో 59 కింద భూముల క్రమబద్ధీకరణ రుసుం వసూలుకు ప్రత్యేక

# కార్యచరణ

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



2 లో..

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

ప్రభుత్వ ఉత్తర్వు 59 క్రింద భూముల క్రమబద్ధీకరణ కోసం ప్రత్యేక కార్యాచరణ అమలు చేసి నిర్దేశించిన రుసుము వసూలు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని విసి హాల్‌లో జీవో 59 భూముల క్రమబద్ధీకరణ, ఇంటి పట్టాల పంపిణీ, గృహలక్ష్మి పథకం వంటి అంశాలపై జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ శ్యాంప్రసాద్ లాల్‌తో కలిసి తహశీల్దార్‌తో సమీక్షించారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అధికారులతో మాట్లాడుతూ ప్రభుత్వ ఉత్తర్వు 59 కింద మొదటి దశలో మన జిల్లాలో క్రమబద్ధీకరణ కోసం 664 మంది దరఖాస్తుదారులలో ఇప్పటి వరకు 27 మంది మాత్రమే పూర్తిగా నిర్దేశించిన రుసుము చెల్లించి క్రమబద్ధీకరణ చేసుకున్నారని, 10 మంది వరకు మొదటి, రెండవ విడతల చెల్లింపు చేశారని, 627 మంది దరఖాస్తు దారులు రుసుము చెల్లింపు ప్రక్రియ ప్రారంభించలేదని, ప్రత్యేక కార్యచరణ అమలు చేసి, నిర్దేశించి రుసుము వసూలు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య 59 కింద రెండవ విడతలో వచ్చిన దరఖాస్తులను నిర్దేశిత సమయంలో క్షేత్ర స్థాయిలో పరిశీలించి, అర్హులను ఎంపిక చేయాలని సూచించారు.

## యువతా మేలుకో

# ఓటు నమోదు చేసుకో



వివరాలు 2 లో..

కరీంనగర్ ప్రభాతవార్త

మొదటి పేజి తరువాయి : ఎన్నికల సమయంలో సమీపిస్తున్న నేపథ్యంలో అర్హులైన వారు ఓటు నమోదు చేసుకోవాలని ఎన్నికల సంఘం సూచిస్తోంది. ఓటు నమోదుతోపాటు జాబితాలో మార్పులు చేర్పులు చేసుకునేందుకు ఇదివరకే దరఖాస్తులు ఆహ్వానించారు. ఈనెల 21న ముసాయిదా జాబితా విడుదల చేసేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఈ ప్రక్రియ పూర్తయిన తర్వాత ఓటు నమోదుపై ఎన్నికల సంఘం దృష్టిసారిస్తోంది.

**బిఎల్ఓల వద్ద..**

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలనే ఉద్దేశ్యంతో ఈనెల 26, 27 తేదీల్లో ప్రత్యేక నమోదు కార్యక్రమాన్ని చేపడుతున్నారు.







# అందరికి బిసీ బంధు ఇచ్చే బాధ్యత నాది

**సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త :**

**మొదటి పేజి తరువాయి :** జిల్లాలో బీసీ బందు విడతల వారిగా అందరికి ఇచ్చే బాధ్యత నాదేనని, మొదటి విడతలో 600 మంది లబ్దిదారులకు చెక్కులను పంపిణీ చేస్తు న్నట్లు రాష్ట్ర మున్సిపల్, ఐటి శాఖ మంత్రి కల్వ కుంట్ల తారకరామరావు తెలిపారు. మంగళవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గాల్లో బీసీ, ఎంబీసీ కుల వృత్తులకు ఒకలక్ష రూపాయల గ్రాంట్ రూపంలో 600 మంది లబ్దిదారులకు మంత్రి కెటిఆర్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బీసీ బందు కింద ఇస్తున్న లక్ష రూపాయలు లోన్ కాదని పూర్తిగా గ్రాంట్ రూపంలో అందజేస్తున్నట్లు తెలిపారు. దళితులకు దళితబంధు, బీసీలకు బీసీబందు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. బీసీ బందు పథకంలో జిల్లాలో 10 వేల దరఖాస్తులు వచ్చాయని ప్రస్తుతం మొదటి విడతలో 600 మంది లబ్దిదారులకు మాత్రమే చెక్కులను ఇస్తున్నామని తెలిపారు. మిగతా వారికి కూడ దశలవారిగా అందజేస్తామని ఎవరు ఆందోళన చెందాల్సి న అవసరం లేదన్నారు. మైనారిటీలకు కూడ ఈ పథకాన్ని వర్తింపజేయనున్నామని, గిరిజనుకలు త్వరలో సిఎం కెసిఆర్ ఈ పథకాన్ని అమలు చేసే ఆలోచనలో ఉన్నారని తెలిపారు. పేదలపై ప్రేమ కెసిఆర్ కంటే ఎవరికి కూడ ఎక్కువగా లేదని



కెటిఆర్ తెలిపారు. కళ్యాణ లక్ష్మి పథకం కింద రాష్ట్రంలో 12 లక్షల మంది ఆడబిడ్డలకు పెండ్లీలు చేయడం జరిగిందని తెలిపారు. కెసిఆర్ కిట్ నుంచి మొదలుకుని పించన్ ఇచ్చే వరకు ప్రభుత్వం ప్రజలను కాపాడుకుంటూ వస్తుంద న్నారు. వేములవాడ ఏరియా ఆసుపత్రిలో 70 శాతం ప్రసూతీలు జరుగుతున్నాయని జిల్లా కేంద్రంలో మెడికల్ కాలేజీ ప్రారంబమవుతుందని ఇకపై పేద ప్రజలు ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్ళాల్సి న అవసరం లేదన్నారు. మెడికల్ కాలేజీలో వంద మందికి పైగా వైద్యులు వస్తున్నారని అన్ని రోగాలకు అందుబాటులో ఉండి సేవలందిస్తారని తెలిపారు. ఇక్కడి పద్మశాలీలు చాల మంది బీసీబందును వర్తింప జేయాలని తనకు మెసెజ్‌లు పెడుతున్నారని అవస రమైన వారికి ప్రభుత్వం ఏంకావాలో అది అందించుకుంటూ ముందుకుపోతుందన్నారు. గృహలక్ష్మి పథకంలో నియోజకవర్గానికి 3 వేల లబ్దిదారులకు స్థలం ఉన్న వారికి 3 లక్షలు అందించడం జరుగుతుందన్నారు. పేదవారిని ఆదుకునేందుకు తెలంగాణ ప్రభుత్వం అనేక అభివృద్ధి, సంక్షేమ కార్య క్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. ప్రభు త్వాన్ని కాపాడు కోవాలని కెసిఆర్ లాంటి నాయకున్ని గుండెలో పెట్టుకో వాలన్నారు. ప్రతిపక్షాల నాయ కులను గత 50 ఏండ్లలో ఏం చేశారో నిల దీయాలని పిలువునిచ్చారు. ఓట్లు అనగానే మందు పోస్తారు..పైసలు పంచు తారు.. తాను మందు పోయాలే, పైసలు పంచ లేదని తెలిపారు. ఇప్పటికే నాలుగు సార్లు గెలి పించారని మీ దయ ఉంటే మళ్లీ గెలుస్తా... వద్దంటే ఇంట్లో కూర్చుంటానంటూ కెటిఆర్ వ్యాఖ్యానించారు. మందు, పైసలు పంచే చిల్లర రాజకీయాలు నాతో కాదని గెలిపిస్తే మంచిగా సేవ చేస్తానని పేదలను కడుపులో పెట్టుకుని కుల, మత పిచ్చి లేకుండ ఎవరికి ఏం అవసరమో ఆ పనులు చేసే బాద్యత తనదేని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి, వేములవాడ ఎమ్మెల్యే చెన్న మనేని రమేష్‌బాబు, టెక్స్‌టైల్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ చైర్మన్ గూడూరి ప్రవీణ్, టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, మున్సిపల్ చైర్‌పర్సన్‌లు జిందం కళా చక్రపాణి, రామతీర్థపు మాదవి, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, సెస్ చైర్మన్ చిక్కాల రామరావు పాల్గొన్నారు.

# జీవో 59 కింద భూముల క్రమబద్ధీకరణ రుసుం వసూలుకు ప్రత్యేక కార్యాచరణ

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.**

**మొదటి పేజి తరువాయి :** ప్రభుత్వ ఉత్తర్వు 59 క్రింద భూముల క్రమబద్ధీకరణ కోసం ప్రత్యేక కార్యాచరణ అమలు చేసి నిర్దేశించిన రుసుము వసూలు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని విసి హాల్‌లో జీవో 59 భూముల క్రమబద్ధీకరణ, ఇంటి పట్టాల పంపిణీ, గృహలక్ష్మి పథకం వంటి అంశాలపై జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ శ్యాంప్రసాద్ లాల్‌తో కలిసి తహశీల్దార్‌తో సమీక్షించారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అధికారులతో మాట్లాడుతూ ప్రభుత్వ ఉత్తర్వు 59 కింద మొదటి దశలో మన జిల్లాలో క్రమబద్ధీకరణ కోసం 664 మంది దరఖాస్తుదారులలో ఇప్పటి వరకు 27 మంది మాత్రమే పూర్తిగా నిర్దేశించిన రుసుము చెల్లించి క్రమబద్ధీకరణ చేసుకున్నారని, 10 మంది వరకు మొదటి, రెండవ విడతల చెల్లింపు చేశారని, 627 మంది దరఖాస్తు దారులు రుసుము చెల్లింపు ప్రక్రియ ప్రారంభించలేదని, ప్రత్యేక కార్యచరణ అమలు చేసి, నిర్దేశించి రుసుము వసూలు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య 59 కింద రెండవ విడతలో వచ్చిన దరఖాస్తులను నిర్దేశిత సమయంలో క్షేత్ర స్థాయిలో పరిశీలించి, అర్హులను ఎంపిక చేయాలని సూచించారు. ఆగస్టు 10 వరకు గృహలక్ష్మి పథకం కింద దరఖాస్తు స్వీకరించేందుకు ప్రభుత్వం గడువు నిర్దేశించిందని కలెక్టర్ తెలిపారు. పాలకుర్తి మండలం లోని ఇసాల తక్కలపల్లి, మంథని మండలం లోని ఎక్లాస్‌పూర్, సుల్తానాబాద్ మండలం లోని రెబ్బదేవపల్లి, శ్రీరాంపూర్ మండలంలోని తారుపల్లి గ్రామాల్లో బలహీన వర్గాలకు ఇంటి స్థలాల పంపిణీ కోసం 11 ఎకరాల భూమి అందుబాటులో ఉందని, వీటిని 442 ప్లాట్లుగా



విభజించామని, 132 ప్లాట్ల ఇంటి పట్టాలను లబ్ధిదారులకు పంపిణీ చేశామని, పెండింగ్‌లో ఉన్న ఇంటి పట్టాల పంపిణీ కోసం బలహీన వర్గాల నుంచి అర్హులైన లబ్ధిదారులను గుర్తించి పంపిణీ పూర్తయ్యే విధంగా అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని కలెక్టర్ సూచి ంచారు. సమావేశంలో పెద్దపల్లి ఆర్డీఓ మధు మోహన్, కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్, కలెక్టరేట్ ఈ సెక్షన్ సూపరింటెండెంట్ పుష్పలత, తహశీల్దార్‌లు తదితరులున్నారు.

## యువతా మేలుకో..
# ఓటు నమోదు చేసుకో

**కరీంనగర్ ప్రభాతవార్త**

**మొదటి పేజీ తరువాయి :** ఎన్నికల సమయంలో సమీపిస్తున్న నేపథ్యంలో అర్హులైన వారు ఓటు నమోదు చేసుకోవాలని ఎన్నికల సంఘం సూచిస్తోంది. ఓటు నమోదుతోపాటు జాబితాలో మార్పులు చేర్పులు చేసుకునేందుకు ఇదివరకే దరఖాస్తులు ఆహ్వానించారు. ఈనెల 21న ముసాయిదా జాబితా విడుదల చేసేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఈ ప్రక్రియ పూర్తయిన తర్వాత ఓటు నమోదుపై ఎన్నికల సంఘం దృష్టిసారిస్తోంది.

**బిఎల్ఓల వద్ద..**

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలనే ఉద్దేశ్యంతో ఈనెల 26, 27 తేదీల్లో ప్రత్యేక నమోదు కార్యక్రమాన్ని చేపడుతున్నారు. ఆరెండ్రోజుల పాటు పోలింగ్ కేంద్రాల్లో ఉదయం నుంచి సాయంత్రం వరకు స్థానిక బిఎల్ఓలు (బూత్‌స్థాయి అధికారి) అందుబాటులో ఉంటారు. 2023 అక్టోబర్ 1 నాటికి 18ఏళ్లు నిండితే వారు ఓటరుగా నమోదు చేసుకోవచ్చు. ఇప్పటివరకు ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోని వారికి ఫారం-6, ఇతర ప్రాంతానికి శాశ్వతంగా వెళ్లినవారు, చనిపోయిన వారి పేర్లు తొలగించేందుకు ఫారం-7, జాబితాలో పేరు ఉండి చరవాణి, ఇంటి నెంబర్, తల్లి తండ్రి పేర్లతో పాటు ఇంకా ఏమైనా తప్పులు ఉంటే సరి చేసుకునేందుకు వీలుగా ఫారం-8 బిఎల్ఓల వద్ద అందుబాటులో ఉంటాయి. నమోదుకు వెళ్లేవారు వెంట ఒక పాస్ ఫోటో, ఆధార్ కార్డు తీసుకెళ్లాలి.

**సెప్టెంబర్‌లో మరోసారి...**

ఈనెలలో చేపట్టే కార్యక్రమంలోనూ ఎవరైనా తప్పిపోతే...వారికి సెప్టెంబర్ 2,3 తేదీల్లో బిఎల్ఓలు మరోసారి పోలింగ్ కేంద్రాల్లో అందుబాటులో ఉంటారు. వారి వద్ద ఉండే ఓటు జాబితాను పరిశీలించుకోవచ్చు. తమపేరు ఉందా లేదా అనేది చూసుకోవచ్చు. ఏదైనా కారణంతో పేరు లేకపోతే వెంటనే దరఖాస్తు చేసుకోవచ్చు. అనంతరం వచ్చిన దరఖాస్తులు పరిశీలించిన తర్వాత అక్టోబర్ 4న ఓటరు తుది జాబితా విడుదల చేస్తారు.

# పాఠశాల విద్యార్థులచే ఓటుపై అవగాహన ర్యాలీ

**ధర్మపురి,ప్రభాతవార్త :**



ధర్మపురి మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులచే మంగళవారం ఓటుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు పలు వీధుల్లో ర్యాలీగా వెళ్తూ ఓటు యొక్క ప్రాధాన్యతను పలువురికి వివరించారు. ప్లకార్డులు పట్టుకొని నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కునఉున వినియోగించుకోవాలని, నోటుకు ఓటును అమ్ముకోకూడదని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రాధానో పాద్యా యుడు చెరుకు రాజన్న, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకర్లు రుణాల లక్ష్యాలను చేరుకోవాలి

**కరీంనగర్ ప్రభాతవార్త:**

**మొదటి పేజి తరువాయి :** బ్యాంకర్లు ప్రజలకు అందించే రుణాల్లో నిర్దేశంచబడిన లక్ష్యాలను చేరుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో జూన్ త్రైమాసకం వరకు జరిగిన ప్రగతిపై బ్యాంకర్లతో డిసిసి, డిఎల్ఆర్‌సి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ నుంచి జూన్ నెల వరకు రూ.3512.63 కోట్ల రుణాలను మంజూరు చేసినట్లు తెలిపారు. ఇందులో భాగంగా వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాలకు రూ.1563.60 కోట్లు, ఎంఎస్ఎంఈ రంగంలో రూ.914.31కోట్లు, విద్యా రుణాలకు రూ.3.23కోట్లు, హౌసింగ్ లోన్స్ రూ.79.44 కోట్లు, ఎస్‌హెచ్‌జి గ్రూప్‌లకు రూ.182 కోట్లు, ఇతర రంగాలకు సంబంధించి రూ.770 కోట్లు రుణాలను మంజూరు చేసినట్లు తెలిపారు. అర్హులైన రైతులు అందరికీ రుణాలు మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని



రైతులు అందరూ సకాలములో రుణాలు చెల్లించి మరల పునరుద్ధరణ చేసుకోవాలని, తద్వార తక్కువ వడ్డీ చెల్లించవచ్చుని తెలియజేశారు. ప్రస్తుత సంవత్సరంలో అగ్రికల్చర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ కింద రూ.94.98 కోట్లు రుణాలు అందించాలని ఆదేశించారు. నూతన పరిశ్రమలు స్థాపించడానికి అర్హులైన వారికి పిఎంఈజీపీ, ఎంఎంఎఫ్ఈ, పిఎం స్వానిధి కింద రుణాలు అందించాలని ఆదేశించారు. పరిశ్రమలకు సంబంధించిన రుణాలను చిన్న చిన్న కారణాలతో తిరస్కరించవద్దని బ్యాంకర్లను సూచించారు. జిల్లాలో ప్రధానమంత్రి జీవన జ్యోతి భీమా యోజన, సురక్ష భీమా యోజన పథకంతో పాటు ఏపివై పథకం అమలులో తక్కువగా ఉన్నందున పారిశ్రామిక కార్మికులను, స్వయం సహాయక సంఘాల సభ్యులు, అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగస్తులు, కుటుబంసభ్యులు, అర్హులైన ప్రతి ఒక్కరినీ చేర్పించాలని, అందుకు సంబంధించిన జిల్లా అధికారులందరూ బాధ్యత తీసుకోవాలని ఆదేశించారు. ఇచ్చిన లక్ష్యం సాధించినప్పుడే మనం విజయం సాధించినట్లవుతూందని అన్నారు. బ్యాంకర్లు, జిల్లా అధికారులు అందరూ సమిష్టిగా కృషి చేసి జిల్లా అభివృద్ధి కోసం పని చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ ఆంజనేయులు, ఆర్బిఐ అధికారి డెబిజిత్ బరువా, ఏజీఎం నాబార్డ్ ప్రకాష్, ఎస్బిఐ ఏజీఎం రవిశేఖర్, యుబిఐ ఏజీఎం కలీం, టీజీబీ ఏజీఎం లక్ష్మణ్‌రావు, కెడీసీసీబీ సీఈఓ సత్యనారాయణ, అన్ని బ్యాంకుల కంట్రోలర్స్, కరీంనగర్ లోకల్ బ్రాంచ్ మేనేజర్స్, పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ నవీన్, పిడి మెప్మా బి.రవీందర్, బీసీ డబ్ల్యూఓ రాజమనోహర్, డిఆర్‌డిఓ శ్రీలత, జిల్లా పశుసంవదర్ధక శాఖ అధికారి డాక్టర్ నరేందర్, వ్యవసాయ శాఖ ఏడీ అంజలి తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ మట్టి లారీలతో రోడ్డు ధ్వంసం చోద్యం చూస్తున్న అధికారులు



ఎలిగేడు,ప్రభాతవార్త : ప్రభుత్వం లక్షలాది నిధులతో గ్రామీణ రోడ్ల నిర్మాణాల కోసం వెచ్చించి రోడ్లు వేస్తున్న అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో మట్టి లారీలతో రోడ్లు ధ్వంసం అవుతున్న అధికారులు పట్టించుకోవడంలేదని ర్యాకల్ దేవ్‌పల్లి, రాములపల్లి గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఎలిగేడు నుండి ర్యాకల్‌దేవ్‌పల్లి, రాములపల్లె మీ దుగా సుల్తాంపల్లి వరకు 20 సంవత్సరాల క్రితం రోడ్డు నిర్మంచగా ప్రభుత్వ రోడ్లకు మట్టి తరలిస్తున్నామనే సాకుతో రాములపల్లె నుండి అక్రమంగా మట్టిని తరలించడంతో రోడ్డు మొరము కంకర తేలి నడవడానికి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో టిప్పర్ల ద్వారా మట్టిని అక్రమంగా తరలిస్తూ రోడ్లను ధ్వంసం చేస్తున్న అధికారులకు చీమకు ట్టినట్లు కూడా కావడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల ప్రజాప్రతినిధుల అండతో రాములపల్లె నుండి కోట్ల రూపాయల విలువ చేసే మట్టిని పెద్దపల్లి, సుల్తానాబాద్ కు తరలిస్తూ మట్టి మాఫియా లక్షలు గడిస్తూ అధికారులకు తులమో ఫలమో అందివ్వడంతో అధికారులు చూసి చూడనట్లు ఉంటున్నారని ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. రాములపల్లె నుండి అక్రమంగా మట్టి తరలింపులో ర్యాకల్‌దేవ్‌పల్లి మాజీ సర్పంచ్ భర్త ప్రమేయంతోనే మట్టి తరలిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. సర్పంచ్ ట్రాక్టర్ల వద్ద కమిషన్ తీసుకుంటూ లక్షల రూపాయలు సంపాదించాడని విశ్వసనీయ సమాచారం మట్టి మాఫియా అక్రమంగా మట్టిని తరలిస్తూ రోడ్లను ధ్వంసం చేస్తున్న మామూళ్ల మత్తులో అధికారులు ఆ వైపు రావడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. మట్టి తరలించకుండా రెవెన్యూ మైనింగ్ అధికారులు చర్యలు తీసుకోవాల్సి ఉన్నా మట్టి మాఫియా ఇచ్చే లంచాలకు అలవాటు పడ్డ అధికారులు ఆ వైపు రాకపోవడంతో మట్టి మాఫియా ఇష్టానుసారంగా మట్టిని అక్రమంగా తరలిస్తున్నారని ఇప్పటికైనా ఉన్నతాధికారులు మట్టి మాఫియా పై చర్యలు తీసుకోకపోతే ఆందోళనలు చేపడతామని గ్రామస్థులు తెలిపారు.

# కోరుట్లలో కలకలం...బీఆర్ఎస్ కౌన్సిలర్ భర్త లక్ష్మీరాజం దారుణహత్య

**-పట్టణంలో తీవ్ర ఉద్రిక్తత..**

**-న్యాయం చేయాలంటూ నిరసన...**

కోరుట్ల, ఆగష్టు 8, ప్రభాతవార్త







ఉదయం 9. 30 ల గంటల ప్రాం తం లో గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు ద్విచక్రవాహనంపై వచ్చి అందరూ చూస్తుండగానే ఓ వ్యక్తిని కత్తితో హత్య చేసిన సంఘటన కోరుట్లలో కలకలం రేపింది. వివరాల ప్రకారం పట్టణంలోని 9వ వార్డు కౌన్సిలర్ పోగుల ఉమారాణి భర్త పోగుల లక్ష్మీరాజం (44) అనే వ్యక్తి స్థానిక ప్రకాశంరోడ్‌కు వెళ్లే మూలమలుపు వద్ద ఓ హోటల్ వద్ద టీం తాగుతున్నాడు. ఈ క్రమంలో ఇద్దరు వ్యక్తులు ద్విచక్రవాహనంపై వచ్చి, ఒక వ్యక్తి వాహనం దిగి లక్ష్మీరాజం మెడపై కత్తితో దాడి చేశాడు. ఈ దాడిలో మెడ భాగంలో తీవ్రమైన గాయాలు కాగా రక్తపు మడుగులో పడి ఉన్నాడు. గాయాలైన లక్ష్మీరాజంను స్థానిక ప్రైవేట్ తీసుకెళ్లగా, పరిస్థితి విషమించడంతో కరీంనగర్‌కు తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందాడు. లక్ష్మీరాజం మృతదేహాన్ని పోస్టుమార్టంకై కోరుట్లకు తీసుకురాగా లక్ష్మీరాజం అభిమానులు రావడంతో ఆస్పత్రి వద్ద తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. లక్ష్మీరాజంను హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని కోరుతూ నిరసన తెలుపగా, న్యాయం చేస్తామని పోలీసులు తెలపడంతో ఆందోళన విరమించారు. పట్టణంలోని మెట్‌పల్లి డీఎస్పీ రవీంద్రరెడ్డి ఆధ్వర్యంలో కోరుట్ల, మెట్‌పల్లి సర్కిల్ పరిధిలోని సీఐలు ప్రవీణ్‌కుమార్, లక్ష్మీనారాయణ, ఎస్సైలు పోలీసు సిబ్బంది ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. లక్ష్మీరాజం అంతిమయాత్రలో స్థానిక కార్గిల్ చౌరస్తా వద్ద కాలనీవాసులు, అభిమానులు పెద్ద ఎత్తున రోడ్డుపైకి వచ్చి లక్ష్మీరాజంను చంపిన వ్యక్తులను అరెస్ట్ చేసి, కఠిన శిక్షలు వేయాలంటూ శవంతో బైఠాయించారు. ఈఅంతిమ యాత్రలో సాగర్ అనే వ్యక్తి లక్ష్మీరాజం మృతికి కారకులైన వారిని వదిలి పెట్టదంటూ ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మ హత్యయత్నానికి పాల్పడే క్రమంలో పక్కనే ఉన్న వారి నివారించారు. గతంలో జరిగిన ఒక హత్య కేసులో లక్ష్మీరాజం హస్తం ఉందనే అనుమానంతో పట్టణానికి చెందిన నాగరాజు, త్రిమూర్తి, వంశీ, సత్యనారాయణలు అనే వ్యక్తులు దాడి పాల్పడి ఉన్నారంటూ మృతుని బంధువులు ఫిర్యాదు చేసినట్లు ఎస్సై కిరణ్‌కుమార్ తెలిపారు. మృతుల బంధువుల ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వివరించారు. లక్ష్మీరాజం మృతి పట్ల దిగ్భ్రాంతికి గురైన సంజయ్‌కుమార్ బీఆర్ఎస్ నాయకుడు పోగుల లక్ష్మీరాజం మృతి పట్ల బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సంజయ్‌కుమార్ తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యాడు. ఆయన మృతదేహానికి ఘనంగా నివాళులర్పించి, కుటుంబానికి అండగా ఉంటామన్నారు. బీఆర్ఎస్ కుటుంబం మంచి నాయకున్ని కోల్పోయిందన్నారు.

## గద్దర్ మృతి పట్ల నివాళులు

కోరుట్ల, ప్రభాతవార్త



ప్రజాయుద్ధమే ప్రాణంగా బ్రతికి మృతి చెందిన ప్రముఖ గాయకుడు గద్దర్ మృతి తీరని లోటని స్వేచ్ఛ సాహిత్య-సామాజిక సేవా సంస్థ నాయకులు అన్నారు. పట్టణంలోని ఎజీన్‌పూర్‌లో గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాస భూమయ్య, పేర్ల సత్యం, ముత్యం, ప్రవీణ్, రాజేందర్, నవీన్, మారుతి, ప్రేమ్, గట్టయ్య, అర్జున్, రఫీ, భాస్కర్, గణేష్, నర్సారెడ్డి నందయ్య, రత్నాకర్ పాల్గొన్నారు.

## తండాలను అభివృద్ధి చేస్తా

ఖానాపూర్, ప్రభాతవార్త :

ఖానాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఖానాపూర్ మండలంలోని సింగాపూర్, రాజూరా, ఇతర గ్రామాల్లో మంగళవారం రోజు జాన్సన్ నాయక్ పర్యటించారు. ఇందులో భాగంగా సింగాపూర్ గ్రామస్తులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్న అనంతరం సింగాపూర్‌లోని పెద్దమ్మతల్లి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.


## 12న జిల్లాస్థాయిలో జరిగే ధర్నా సక్సెస్ చేయాలి

మానకొండూర్, ప్రభాతవార్త :



ఉపాధ్యాయుల సమస్యలపై ఈనెల 12న జిల్లాస్థాయిలో జరిగే ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కోహెడ చంద్రమౌళి పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రం లోని ప్రభుత్వ బాలుర పాఠశాలలో డిటిఎఫ్ మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చంద్రమౌళి మాట్లాడుతూ ఉపాధ్యాయుల దీర్ఘకాలిక పెండింగ్ సమస్యలైన బదిలీలు పదోన్నతులు, నియామకాల ప్రక్రియ నిర్వహణకై అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకోవాలని అప్పుడే విద్యార్థులకు న్యాయమైన విద్య అందుతుందన్నారు. జీవో నెంబర్ 317 బాధితులకు న్యాయం చాయాలన్నారు. ఉపాధ్యాయుల సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్‌చేశారు. ఈనెల 12న జిల్లాస్థాయిలో నిర్వహించే ధర్నా కార్యక్రమంలో ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిపిఎయుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కెఎఫ్.జావేద్, టిపిటిఎఫ్ అధ్యక్షుడు పి.దామోదర్‌రెడ్డి, డిటిఎఫ్ నాయకులు ఆర్.శంకరయ్య, ఇ.అమరేందర్‌రెడ్డి, సహదేవ్, కె.సంతోష్, వరదరాజు, కరుణాకర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు



## ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలం బండపల్లి గ్రామానికి చెందిన బత్తుల కొండయ్య (60) అనే వ్యక్తి మంగళవారం ఉదయం వేముల వాడకు తన ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా, ఎన్గల్ గ్రామ శివారులో ఓ రైతు పాడి గెదేను కట్టేయగా, గేద అడ్డ రావడంతో తాడు కొండయ్య ద్విచక్ర వాహనానికి చిక్కుకొనడంతో కొండయ్య వాహనంపై నుంచి కింద పడిపోయాడు. దీంతో తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. ఇది గమనించిన బండపల్లి గ్రామస్తులు కొండయ్య కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంతో కొండయ్యను కరీంనగర్ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నారు.

## రూ.4వేలు లంచం తీసుకుంటూ పట్టుబడిన ఇంజనీరింగ్ కన్సల్టెంట్

రాయికల్, ఆగష్టు 8, ప్రభాతవార్త



ఉపాధి హామి పథకం కింద గేదెల కోసం షెడ్ నిర్మించుకోగా, తనకు రావాల్సిన బిల్లు కోసం రూ.4వేలు లంచం తీసు కుంటూ ఇంజనీరింగ్ కన్స ల్టెంట్ దీపిక ఏసీబీకి పట్టుబడింది. మండలంలోని రామాజీపేట్ గ్రామానికి చెందిన కోల శంకరయ్య గత రెండు సంవత్సరాల క్రితం ఉపాధి హామి పథకం కింద గేదెలు ఉండేందుకు ఓ షెడ్డు నిర్మాణం చేసుకున్నాడు. ఇట్టి షెడ్‌కు ప్రభుత్వం నుండి రావాల్సిన రూ. 45వేల బిల్లుకు ఎంబీ చేసి ఉన్నతాదికారులకు సమర్పించాల్సిన ఇంజనీరింగ్ కన్సల్టెంట్ దీపిక, టెక్నికల్ అసిస్టెంట్ విజేష్‌లు రైతు శంకరయ్యను గత రెండు సంవత్సరాలుగా కార్యాలయం చుట్టు తిప్పుకుంటున్నారు. బిల్లు మంజూరీ కావాలంటే తమకు రూ. 4వేల లంచం ఇవ్వాలని రైతులకు తెలపడంతో ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. మంగళవారం ఉదయం కరీంనగర్ ఏసీబీ డీఎస్పీ రామయాణమూర్తి తన బృందంతో రాయికల్ ఈజీఎస్ కార్యాలయంలో నిర్వహించిన ఈ దాడిలో దీపిక రూ. 4వేలు తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడింది. టెక్నికల్ అసిస్టెంట్ విజేష్ పరారీలో ఉన్నాడని, దీపికను రిమాండ్‌కు తరలిస్తున్నట్లు డీఎస్పీ రామయాణమూర్తి తెలిపారు.

## తప్పిన ఘోర రోడ్డు ప్రమాదం

**-ద్విచక్రవాహనదారులకు తీవ్ర గాయాలు**

**-ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న ఆర్టీసీ బస్సు**

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త





మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో ఆర్టీసీ బస్సు ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న ప్రమాదంలో ద్విచక్రవాహనదారులు ఇద్దరికి తీవ్ర గాయాలు కాగా, బస్సులోని సుమారు 20మందికి స్వల్ప గాయాలైన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. స్థానిక వివరాల ప్రకారం కోరుట్ల నుండి జగిత్యాలకు వైపు నిజామాబాద్ ఆర్టీసీ డిపోకు చెందిన టీఎస్ 16జెడ్ 0230 నెంబర్ గల ఆర్టీసీ బస్సు, జగిత్యాల నుండి కోరుట్ల వచ్చే క్రమంలో వెంకటాపూర్ స్టేజీ వద్ద రోడ్డు దాడుతున్న టీఎస్ 21 ఏ 0126 నెంబర్ గల ద్విచక్రవాహనాన్ని ఢీకొంది. ఈ ప్రమాదంలో ద్విచక్రవాహనంపై ఉన్న వెంకటాపూర్ గ్రామానికి చెందిన తండ్రి, కొడుకులు సోమిశెట్టి వెంకటి, వెంకటేష్‌లకు తీవ్ర గాయాలయ్యాయి. వారిని చికిత్స నిమిత్తం కరీంనగర్ తరలించారు. ద్విచక్రవాహనాన్ని తప్పించే క్రమంలో ఆర్టీసీ బస్సు గుంతలోకి వెళ్లగా బస్సులోని సుమారు 20మందికి స్వల్ప గాయాలు కాగా వారిని కోరుట్ల ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి తరలించారు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నారు.

# అభివృద్ధిలో మేటిగా కజ్జర్ల

**-గ్రామాన్ని అందంగా తీర్చిదిద్దుతున్న సర్పంచ్**
**-పలువురికి ఆదర్శంగా నిలుస్తున్న మొట్టే వెంకటమ్మ కిరణ్‌కుమార్**

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

తలమడుగు మండలంలోని కజ్జర్ల గ్రామం స్వరాష్ట్రంలో అభివృద్ధి పథంలో దూసుకెళ్తున్నది. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారం, ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు చొరవతో రూపురేఖలు మార్చుకుంటున్నది. కోట్లాది రూపాయల నిధులతో గ్రామం ప్రగతి బాట పట్టింది. సమైక్య రాష్ట్రంలో అభివృద్ధికి నోచుకోని పల్లెలు స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ మార్గదర్శకత్వంతో సుస్థిర అభివృద్ధిని సాధించాయి. ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి పథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తూ గ్రామ అభివృద్ధి కోసం వచ్చే ప్రతి ఒక్క



రూపాయిని గ్రామ అభివృద్ధికి ఖర్చు పెట్టు గ్రామాన్ని అభివృద్ధి పథంలో స్థానిక సర్పంచ్ మొట్టే వెంకటమ్మ కిరణ్‌కుమార్ పరిగెత్తిస్తున్నారు. గ్రామ పంచాయతీగా మార్చుడమే లక్ష్యంగా గ్రామ పురవీధులలో సీసీ రోడ్లు వేయించి వాటి పక్కనే మురికి కాల్వలు కట్టించి ఎవరి నీళ్లు బయటకు రాకుండా ఇంకుడు



గుంతలు కట్టించారు. అంతేకాకుండా ప్రభుత్వం నుంచి వచ్చే డబ్బులతో గ్రామస్తులను స్థానిక సర్పంచ్ మొట్టే వెంకటమ్మ కిరణ్‌కుమార్ అవగాహన కల్పించి మలవిసర్జన బయటకు వెళ్తే వాటి వల్ల గ్రామస్తులకు వ్యాధులు వచ్చే అవకాశాలున్నాయని గ్రామస్తులకు అర్థమయ్యే విధంగా వివరించారు. ప్రతి ఒక్క ఇంటికీ మరుగుదొడ్లు కట్టుకోవాలని కోరగా గ్రామస్తులు కూడా ప్రభుత్వం నుంచి వచ్చే డబ్బులతో మరికొంత కలుపుకొని మరుగుదొడ్లను కట్టించుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏ పథకం తీసు కొచ్చిన కజ్జర్ల గ్రామ సర్పంచ్ గ్రామ అభివృద్ధికి వాడుకొని ఇతర గ్రామ పంచాయతీలకు ఆదర్శంగా ముందుకు సాగిపోతుంది. ఈ గ్రామంలో ప్రకృతి వనం గ్రామ పంచాయతీ రైతు వేదిక నర్సరీ ఒకే దగ్గర ఉండడంతో గ్రామ పంచాయతీ ఆవరణ మొత్తం ఎంతో కనువిందు పర్చిలా ఆహ్లాదకరంగా కనిపిస్తుంది. తెలంగాణ రాష్ట్ర పండుగ బతుకమ్మ మహిళలు ఎంతో భక్తిశ్రద్ధలతో ఆడుతూ పాడుతూ జరుపుకునే ఏకైక పండుగ బతుకమ్మ పండుగ కోసం గౌరమ్మను నిమజ్జనానికి వెళ్లడానికి సరైన చోట లేక వాగు దగ్గరే స్థానిక ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు నామకరణంతో బతుకమ్మ ఘాటును ఏర్పాటు చేసినందుకు మహిళలందరూ హర్షం వ్యక్తం చేశారు. ఈగ్రామంలో ప్రకృతి పారి శుధ్యానికి ప్రత్యేక గుర్తింపు. గ్రామంలో ఎక్కడ కూడా అపరిశుభ్రంగా లేకుండా ప్రతి రోజు ట్రాక్టర్‌తో చెత్తను తీసుకెళ్లి తడిచెత్త పొడి చెత్త వేరు వేసి వాటితో ఎరువులు సైతం తయారు చేస్తారు. దోమలు రాకుండా ప్రతి నెలకొసారి లేదా కొన్ని రోజులకు దోమల మందు పిచికారి గ్రామ వీధుల్లో కొట్టిస్తూ గ్రామానికి ఎటువంటి ప్రమాదం జరగకుండా చూసుకుంటున్నారు. కరోనా



సమయంలో కూడా తగు జాగ్రత్తలు తీసుకొని గ్రామాన్ని కాపాడుకున్నారు. గ్రామ అభివృద్ధిలో జిల్లా స్థాయిలో పేరుగాంచిన ఈ గ్రామ సర్పంచ్ మొట్టే వెంకటమ్మ కిరణ్‌కుమార్ జిల్లా స్థాయిలో ఇప్పటికే జిల్లా కలెక్టర్ల చేతుల మీదుగా రెండు, మూడు ఉత్తమ గ్రామ పంచాయతీగా అవార్డులు అందుకొని ఇతర గ్రామ సర్పంచులకు ఆదర్శంగా నిలుస్తోంది.

## గృహలక్ష్మీ పథకం దరఖాస్తుల స్వీకరణ

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం పేద కుటుంబాల సొంతింటి కళలను సహకారం చేసేందుకు గృహలక్ష్మి పథకం అమలుచేసిందని, అర్హులైన పేదలు స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని డిప్యూటీ తహసీల్దార్ రమేశ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తులను స్వీకరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గృహ లక్ష్మి పథకం దరఖాస్తులను మంగళవారం నుంచి స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఈనెల 10తేదీ వరకు దరఖాస్తులను స్వీకరించి తదనంతరం 20వ తేదీ వరకు దరఖాస్తులను పరిశీలించి, అర్హులైన అభ్యర్థుల జాబితాను విడుదల చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో సిబ్బంది నాగోరావ్, రాజు, భారత్, అరుణ్ పాల్గొన్నారు.

## గృహలక్ష్మీ పథకం దరఖాస్తుల గడువు పెంచాలి

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



గృహలక్ష్మి పథకం దరఖాస్తుల గడువు పెంచాలని టీఎంఆర్‌పీఎస్ జిల్లా అధ్యక్షులు మల్యాల మనోజ్‌మాదిగ డిమాండ్ చేశారు. ఆదిలాబాద్ పట్టణంలోని అంబేద్కర్ భవనంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మనోజ్ మాదిగ మాట్లాడారు. గృహలక్ష్మి పథకానికి కేవలం మూడు రోజులే గడువు పెట్టడం చాలా బాధాకరమని గడువు తేదీని పెంచి అర్హులైన ప్రతి ఒక్కరికి గృహలక్ష్మి పథకాన్ని అమలు చేయాలని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మల్యాల మనోజ్, జిల్లా కోశాధికారి లింగంపల్లి ప్రసన్నకుమార్ జిల్లా ఉపాధ్యక్షుడు కొల్లూరి స్వామి, దుర్గయ్య జె.రాములు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరూ గృహలక్ష్మీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



అర్హులైన ప్రతి ఒక్కరూ గృహలక్ష్మి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ కన్వీనర్ తోట వెంకటేష్ అన్నారు. గృహలక్ష్మి పథకాన్ని మంగళవారం నుంచి దరఖాస్తు స్వీకరణలో భాగంగా మండల తహసీల్దార్ రాజమోహన్‌కి గృహలక్ష్మి దరఖాస్తు ఫారాలను అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తులు తహసీల్దార్ కార్యాలయంలో అందజేయాలని కోరారు. ఈకార్యక్రమంలో కన్వీనర్ తోట వెంకటేష్, జిల్లా నాయకులు కాటిపెల్లి శ్రీనివాస్‌రెడ్డి, గోపాల్ పొచ్చన్న, స్వామిరెడ్డి పాల్గొన్నారు.

## మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం

**-శ్రీరాంపూర్ జనరల్ మేనేజర్ బి.సంజీవ రెడ్డి**

నస్పూర్, ప్రభాతవార్త



సింగరేణి యాజమాన్యం ఉద్యోగులకు కావాల్సిన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం ఇస్తుందని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ బి.సంజీవ రెడ్డి తెలిపారు. మంగళవారం ఆర్కే-8 కాలనీ డిస్పెన్సరీలో రెండు నూతన అంబులెన్స్‌లను జీయం ప్రారంభించారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ మాట్లాడుతూ సింగరేణి ఆసుపత్రులలో నూతన వైద్య పరికరాలను ఎప్పటికప్పుడు సమకూర్చడం జరుగుతుందని, అధునాతన అంబులెన్స్‌లను ప్రారంభించడం చాలా సంతోషకరమని అన్నారు. ఉద్యోగులు ప్రమాదాల్లో గాయపడినప్పుడు మెరుగైన వైద్య సదుపాయం నిమిత్తం ఆసుపత్రికి తరలించడానికి ఈ అంబులెన్స్‌లు ఉపయోగ పడతాయని, అంబులెన్స్‌లలో ఆక్సిజన్ సిలిండర్, ప్రథమ చికిత్స సదుపాయం, స్ట్రెచర్ వంటి వైద్య సదుపాయాలు అందుబాటులో ఉంటా యన్నారు. ఈ కార్యక్రమంలో డివైసీఎంవో డాక్టర్ పి.రమేష్ బాబు, డీజీయం (పర్సనల్) పి.అరవిందరావు, డాక్టర్ వేద వ్యాస్, మెడికల్ సూపరింటె ఒడెంట్ డాక్టర్ లోకనాథ్ రెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా యుద్ధ నౌక గద్దర్‌కు నివాళి

నస్పూర్, ప్రభాతవార్త



ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ప్రజా యుద్ధనైక, ప్రజా కవి, గాయకుడు గద్దర్‌కు పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు, గాయకులు ఘనంగా నివాళులర్పించారు. మంగళవారం నస్పూర్ ప్రెస్‌క్లబ్‌లో చైతన్య యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన గద్దర్ సంతాప సభలో పలువురు వక్తలు పాల్గొని గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం కళాకారులు గద్దర్ పోరాటాలను స్మరిస్తూ పాడిన పాటలు అందరీని కంటతడి పెట్టేలా చేశాయి. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ గద్దర్ భౌతికంగా దూరమైన పాటల రూపంలో నిరంతరం ప్రజల గుండెల్లో నిలిచిపోతారని అన్నారు. కళా, సాహిత్య రంగానికి గద్దర్ మృతి తీరని లోటు అని అన్నారు. కళాకారులకు ఒక పెద్దదిక్కులా, ఆటా, పాటలతో తన అభినయంతో ప్రజాకర్షకుడిగా నిలిచిపోయారని చెప్పారు. సింగరేణి కార్మికులతో గద్దర్‌కు విడదీయలేని అనుబంధం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ మునీర్, సంతాప సభ నిర్వాహకులు జక్కుల రాజేశం, పానగంటి సత్తయ్య, టీబీజీకెఎస్ నాయకులు కే.సురేందర్‌రెడ్డి, అన్నయ్య, మల్లారెడ్డి, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే.శంకర్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అక్కూరి సుబ్బయ్య, కౌన్సిలర్ వంగ తిరుపతి, ఆర్.చంద్రశేఖర్, పలువురు కార్మిక సంఘాల నాయకులు, కళాకారులు, గద్దర్ అభిమానులుపాల్గొన్నారు.

# మీసేవా నిర్వాహకుడిపై చర్యలు తీసుకోవాలి

**దరఖాస్తుదారుల నుంచి అడ్డగోలుగా వసూలు**

పెంబి, ప్రభాతవార్త :

అమాయక ఆదివాసి గిరిజన ప్రజలను ఆసరాగా చేసుకుని అధిక డబ్బులు వసూలు చేస్తూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న పెంబి మీసేవా నిర్వాహకుడి మీద చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసి జిల్లా కార్యవర్గ సభ్యుడు మంచికంటి లక్ష్మణ్ మంగళవారం తహసిల్దార్ లక్ష్మణ్‌కు వినతిపత్రం



అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమాయక ఆదివాసి గిరిజన ప్రజలను ఆసరాగా చేసుకుని డబ్బులు దండుకుంటున్నాడని అన్నారు. నిబంధనల ప్రకారం ఆధాయ, కుల దృవీకరణ పత్రాలకు రూ.45 ఉండగా ఒక్కో దానికి 100 రూపాయల చొప్పున డబ్బులు వసూలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ విషయ ంపట్ల సదరు నిర్వాహకుడిని ప్రశ్నించగా నువ్వు ఎవరికీ చెప్పు కుంటావో చెప్పు అని దురుసుగా సమాధానం ఇస్తున్నాడని అన్నారు. అధి కారులు స్పందించి విచారణ చేపట్టి సదరు నిర్వా హకుడిపై చర్యలు చేపట్టాలని కోరారు. లేని పక్షంలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

# జగిత్యాల వార్త

# దేశంలోనే నెంబర్‌వన్ తెలంగాణ రాష్ట్రం

## ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



దేశంలోనే నెంబర్ వన్‌గా తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందిందని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల పట్టణ ఎల్‌జి గార్డెన్స్‌లో రాయికల్ పట్టణ, మండల జగిత్యాల అర్బన్,రూరల్, సారంగపూర్ ,బీర్‌పూర్,బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని కార్యకర్తలను ఉద్దేశించి రాబోయే ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై దిశానిర్దేశం చేసిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్,లైబ్రరీ చైర్మన్ డా.చంద్రశేఖర్‌గౌడ్. అనంతరం మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని అన్నారు. కార్యకర్తలు రాష్ట్రప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన లబ్దిదారులకు చెందే విధంగా సూచనలు చేయాలని,పనిచేసే ప్రభుత్వాన్ని ప్రజలు ఎల్లప్పుడూ ఆదరిస్తారని అన్నారు.ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉండి కెసిఆర్ ఆశయాల సాధనకై ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు.గతంలో ఎన్నడూ లేని విధంగా పట్టణాలకు,గ్రామాలకు కోట్లలో నిదులు కేటాయించడం జరిగిందన్నారు.లెక్కలతో సహా ఉన్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆయా మండలాల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల రక్షణ కోసమే షీటీంలో ఏర్పాటు

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :




మహిళల రక్షణ కోసమే షీటీం ఏర్పాటు అని ఆపదలో ఉన్నా, ఎవరైనా వేధించినా 3712670 783 నెంబర్‌కు కాల్ చేయండని షీటీం ఎస్సై వెంకటేశ్వర్లు భరోసా ఇచ్చారు.జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయం వద్ద తమ సమస్యల కోసం ఆందోళన చేపడుతున్న ఎఎన్ఎంల వద్దకు షీటీం మహిళా షీటీం ఎస్సై వెంకటేశ్వర్లుతో పాటు ఎఎస్ఐ వాలీబాగ్,షీటీం,కానిస్టేబుల్ సౌజన్య, మంజుల షీటీం బృందం చేరుకుంది.ఈ సంద ర్భంగా అక్కడ పెద్ద సంఖ్యలో ఉన్న మహిళా ఎఎన్ఎంలకు జిల్లా ఎస్పీ భాస్కర్ ఆదేశాల మేరకు షీటీం గురించి వివరించారు.మహిళల రక్షణ కోసమే షీటీంలను ఏర్పాటు చేయడం జరిగిందని,ఏదైనా ఆపదలో ఉన్నా, ఎవరైనా వేధిస్తున్నా వెంటనే 3712670783 నంబర్‌కు కాల్ చేయాలన్నారు.వెంటనే తమ బృందం అక్కడకు చేరుకొని,వీడియో తీసి,కౌన్సిలింగ్ చేయడం జరుగుతుం దన్నారు.ఐనప్పటికీ మారకపోతే వారిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయడం జరుగుతుందని వివరించారు.

## విద్యార్థులందరూ కనీస అభ్యసన స్థాయి సాధించాలి

కొడిమ్యాల,ప్రభాతవార్త :



కొడిమ్యాల మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలలో తొలిమెట్టుపై ప్రాథమిక పాఠశాల లకు చెందిన ఉపాధ్యా యుల శిక్షణా కార్య క్రమం మంగళవారం ముగిసింది. ము గింపు సమావేశంలో కొడి మ్యాల ఎఫ్ఎల్ఎన్ నోడల్ అధికారి, ఎఫ్ఎల్ఎన్ అధికారి కోర్స్ డైరెక్టర్ కె.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తెలుగు,గణితం,ఆంగ్లంలో మండలానికి సంబంధించిన ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయులందరికి శిక్షణా కార్యక్రమాన్ని ఇవ్వడం జరిగిందని పాఠశాలలో విద్యార్థులందరూ కనీస అభ్యసన స్థాయిని సాధించేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు.ఈ శిక్షణ కార్యక్రమానికి ఆర్పీలుగా వి.సంతోష్,హరికృష్ణ,ప్రసాద్ కొండూర్ సతీష్,టి.రమేష్,ఆంరేటి వెంకటేశ్వర్లు,శ్రీనివాస్‌లు వ్యవహరించగా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎన్.హరిత సాయినీ,ఐలయ్య,నాంపెల్లి మల్లేశంలు పాల్గొన్నారు.

## ఎంఎస్‌పి జగిత్యాల డివిజన్ ఇంచార్జీగా సతీష్‌మాదిగ

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :




మహాజన సోషలిస్టు పార్టీ జగిత్యాల డివిజన్ ఇంచార్జీగా నక్క సతీష్ మాదిగ నియమితులయ్యారు.మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఈ నియామకం చేపట్టగా ఎంఎస్పీ జిల్లా కన్వీనర్ దుమాల గంగారాం మంగళ వారం జగిత్యాల ప్రెస్‌క్లబ్‌లో నియామక పత్రం అందజేశారు.ఎంఎస్పీని గ్రామగ్రామాన బలోపేతం చేయడమే లక్ష్యంగా నక్క సతీష్ మాదిగ నియామకమని దూమాల గంగారాం పేర్కొన్నారు.తన నియామకానికి కృషిచేసిన జిల్లా కన్వీనర్ దూమాలా గంగారాం,కో కన్వీనర్ బెజ్జంకి సతీష్ మాదిగతో పాటు పలువురికి సతీష్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ జిల్లా కన్వీనర్ సురుగు శ్రీనివాస్,నాయకులు బొల్లే అనీల్‌మాదిగ,బాలే అంజన్న,గడప శివ,లింగారెడ్డి ఉన్నారు.

## పెన్షనర్ భవన్లో గద్దర్ సంతాప సభ

జగిత్యాల,ప్రభాతవార్త :



ప్రజాయుద్ధ నౌక, ప్రజా గాయ కుడు గద్దర్ మరణం తెలంగాణ ప్రజలకు తీరని లోటని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు ఎల్లా గంగరాజం అన్నారు.మంగళవారం తమ సంఘ భవనంలో గద్దర్ సంతాప సభ నిర్వహించగా హాజరైన జిల్లా అధ్యక్షులు గంగరాజం చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా గంగరాజం మాట్లాడుతూ నిజాం రజాకార్ల అరాచకాలపై గద్దర్ పాడిన పాట నేటికి ప్రజల్లో ఉందన్నారు.తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో గద్దర్ పాడిన పాటలే ఉద్యమాన్ని మలిదశకు చేర్చాయన్నారు.గద్దర్ మరణం తెలంగాణ గేయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచి ఉంటుందని భౌతికంగా గద్దర్ మన మధ్యలో లేకున్నా ఆయన పాడిన పాటలు వున్నంత కాలం చిరస్థాయిగా నిలిచి ఉంటారని గంగరాజం అన్నారు.ఈ కార్యక్రమంలో యూనిట్ 1,2 అధ్యక్ష,కార్యదర్శులు కొలిచాల రవీంధర్,విటలయ్య,రాష్ట్ర కౌన్సిలర్ కనపర్తి నాగభూషణం,మాజీ అధ్యక్షులు పెద్ది ఆనందంతోపాటు పలువురు ఉన్నారు.

## కళాశాల వసతి గృహాల్లో టెండర్లు

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా కేంద్రంలో షెడ్యూల్డ్ కులాల పోస్టు మెట్రిక్ వసతి గృహాల్లో క్యాటరింగ్,సానిటేషన్,డే,నైట్ వాచ్‌మెన్‌లను సప్లయ్ చేయుటకు అర్హులైన టెండర్‌దారుల నుండి సీల్డ్ టెండర్లు కోరుతున్నామని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి రాజ్‌కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఆసక్తి గల వారు ఈనెల 9 సాయంత్రం 5 గంటల లోపు కలెక్టరేట్‌లోని షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అదికారి కార్యాలయంలో టెండర్ దాఖాలు చేయవలసి ఉంటుందన్నారు.ఈ నెల 10 ఉదయం 11 గంటలకు అదనపు కలెక్టర్ సమక్షంలో టెండర్లు ఖరారు చేయడం జరుగుతుందని తెలిపారు.మరిన్ని వివరాలకు కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

## వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే, జెడ్పీ చైర్‌పర్సన్



జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని మంగళవారం ఉదయం కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్న టిటిడి బోర్డు మెంబర్,జగిత్యాల జిల్లా బిఆర్ ఎస్‌పార్టీ అధ్యక్షులు కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు,జిల్లా జెడ్పీ చైర్‌పర్సన్ దావ వసంతసురేష్‌లు.

## రెండో ఎఎన్‌ఎంల సమస్యలు పరిష్కరించాలి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

రెండో ఎఎన్‌ఎంల సమస్యలు పరిష్కరించడంతో పాటు డిమాండ్లను నెరవే ర్చాలని కోరుతూ మంగళ వారం సిఎం కెసిఆర్‌కు పోస్టు కార్డు పంపిన ఎఎన్‌ఎంలు తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము గత 16 సంవత్సరాలుగా జాతీయ ఆరోగ్య మిషన్లో రెండో ఎఎన్‌ఎంలుగా సేవలు అందిస్తున్న విషయం తెలిపారు.అందరూ ఉద్యోగులను మీరు కన్న బిడ్డలుగా చూసుకుంటున్నారని,అదే క్రమంలో మమ్మల్ని కూడా రాత పరీక్ష లేకుం డా రెగ్యులరైజ్ చేయగలరని కోరారు.మిగిలిన వారికి మినిమం పేస్కేల్ అమలు చేయాలని కోరుకుంటున్నామన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రెండో ఎఎన్‌ఎంల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాండ్ల మధురిమ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సైగా ఎంపికైన యువకున్ని అభినందించిన ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల రూరల్ మండల తాటిపల్లి గ్రామానికి చెందిన బాధినేని జగదీష్ ఎస్సైగా ఎంపిక కాగా జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్‌ను తాటిపల్లి బిఆర్ఎస్ నాయకులతో కలిసి జగిత్యాలలో కలువగా జగదీష్‌ను అభినందించిన ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్.వెంట నాయకులు బక్కశెట్టి ఆంజనేయులు,నీరేటి గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్‌ఎఫ్ చెక్కు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల రూరల్ మండల అనంతారం గ్రామానికి చెందిన ఎస్.తిరుపతికి సిఎం సహాయనిధి ద్వారా మంజూరైన రూ.15 వేల విలువగల చెక్కును జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో అందజేసిన ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మహేష్,తదితరులు ఉన్నారు.

## గోడ పత్రికలను ఆవిష్కరించిన పద్మశాలి సంఘం నాయకులు

గొల్లపల్లి,ప్రభాతవార్త :



ఈనెల 13న కోరుట్ల మండల కేంద్రంలో నిర్వహించే పద్మశాలి యుద్ధభేరి సభకు జిల్లా నలుమూలల నుంచి పద్మశాలీలు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని,తద్వారా పద్మశాలీల ఐక్యతను ప్రపంచానికి చాటాలని చెందోళి సర్పంచ్ అలిశెట్టి రవీంధర్,పద్మశాలి సేవా సంఘం ప్రధాన కార్యదర్శి అంకం భూమయ్య పేర్కొన్నారు.మంగళవారం గొల్లపల్లి మండల కేంద్రంతో పాటు మండలంలోని చందోళి,రంగధాముని పల్లి గ్రామాల్లో యుద్ధభేరి సభకు సంబంధించిన ప్రచార పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు.ఈ సందర్భంగా చేనేత కార్మికులకు రాజకీయ,సామాజిక,ఆర్థిక హక్కుల సాధనకై కృషి చేయాలని,కార్మికులకు వంద శాతం రాయితీపై మరమగ్గాలు అందించాలని,సాధారణ ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు సత్తయ్య,రమణపతి ఆయా గ్రామాల సంఘం నాయకులు పాల్గొన్నారు.



మెటుపల్లి వార్త

# చెరుకు రైతుల ప్రయోజనార్థం నిజాం షుగర్ ఫ్యాక్టరీని తెరిపించాలి

మల్లాపూర్ - ప్రభాతవార్త :

చెరుకు రైతుల ప్రయోజనార్థం మూతపడ్డ నిజాం షుగర్ ఫ్యాక్టరీలను తెరిపించాలని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ నాయకడు డా.కుందారపు సాయికుమార్ ప్రభుత్వంను డిమాండ్ చేశారు. మల్లాపూర్ మండలంలోని మూతపడ్డ నిజాం షుగర్ ఫ్యాక్టరీని తెరిపించాలని కోరుతూ మల్లాపూర్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఇంచార్జి తహసీల్దార్ శ్రావణికి మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈమేరకు ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, సిఎం కెసిఆర్ గత ఎన్నికలలో ఇచ్చిన హామీని మరిచి చెరుకు రైతుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారాని దుయ్యబట్టారు. ఉద్యమ సమయంలో నిజాం షుగర్ ఫ్యాక్టరీలను ప్రభుత్వ పరం చేయాలని డిమాండ్ చేసిన సిఎం కెసిఆర్ అధికారంలోకి రాగానే నడుస్తున్న నిజాం షుగర్ ఫ్యాక్టరీని మూసివేయించి చెరుకు రైతులను వంచించాడన్నారు. 100రోజుల్లో ప్రభుత్వ పరం చేస్తామన్న హామీని విస్మరించినందుకే కెసిఆర్ బిడ్డ కవితను రైతులు కలిసికట్టుగా ఓడించిన విషయాన్ని మరిచిపోవద్దన్నారు. రైతులు సహకారం సంఘంగా ఏర్పడి నడుపుకుంటా నంటేనే నిజాం షుగర్ ఫ్యాక్టరీని తెరిపించి ఇస్తామనడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపిగా గెలిస్తే సొంత డబ్బులతోనైనా నిజాం షుగర్ ఫ్యాక్టరీలను తెరిపించి నడిపిస్తా అంటూ ప్రగల్బాలు పలికి రైతులతో ఓట్లు వేయించుకుని గెలిచిన బిజెపి ఎంపి బాండ్ పేపర్ అరవింద్ నాలుగేళ్ళు గడుస్తున్నా...నిజాం షుగర్ ఫ్యాక్టరీని తెరుచుకోలేదని, పసుపు బోర్డు రాలేదని ఎద్దేవా చేశారు. బిఆర్ఎస్, బిజెపి నాయకుల కుట్రలను రైతులు గమనిస్తున్నారాని సరైన సమయంలో బిఆర్ఎస్, బిజెపిలకు తగిన గుణపాఠం చెబుతారాని హెచ్చరించారు. ఇప్పటికైనా బిఆర్ఎస్, బిజెపి ఎంపిలు, ఎమ్మెల్యేలు రైతులకు ఇచ్చిన హామీల మేరకు నిజాం షుగర్ ఫ్యాక్టరీని తెరిపించాలని, పసుపుబోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ జహీరుద్దీన్ అలీఖాన్‌కు ఘన నివాళులు

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



సీనియర్ జర్నలిస్ట్, ఎడిటర్ జహీరుద్దీన్ అలీఖాన్ మృతి పట్ల కోరుట్ల నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కొమొరెడ్డి జ్యోతక్క, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కొమొరెడ్డి కరంచంద్‌లు మంగళ వారం ఘన నివాళుల ర్పించారు. ఈ మేరకు హైదరాబాద్ నుండి వారు మాట్లాడుతూ జర్నలిస్ట్ జహీరుద్దీన్ దివంగత మాజీ ఎమ్మెల్యే కొమొరెడ్డి రాములుకు సన్నిహిత మిత్రుడని, ఆయనకు తమ కుటుంబంతో ఉన్న అనుబంధం, తెలంగాణ ఉద్యమంలో అలీఖాన్ పోషించిన పాత్రను, సేవలను గుర్తుకు చేశారు. ఆయన మృతి తీరని లోటని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జహీరుద్దీన్ కుటుంబ సభ్యులకు ప్రగాడ సంతాపాన్ని తెలియజేశారు.

## విద్యార్థులకు ప్లేట్ల పంపిణీ

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :



పట్టణంలోని ఆర్యవైశ్య సీనియర్ సిటిజన్ వెల్ఫర్ సొసైటీ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ నూతన ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు మధ్యాహ్న భోజనం సమయంలో ఉపయో గించే ప్లేట్స్‌ను మంగళ వారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షుడు మంత్రి అంజయ్య, తెలంగాణ ఆర్యవైశ్య రాష్ట్ర మహాసభ ప్రధాన కార్యదర్శి, మున్సిపల్ మాజీ వైస్‌చైర్మెన్, ఆ్యవైశ్య జిల్లా అధ్యక్షుడు మైలారపు లింబాద్రి చేతుల మీదుగా విద్యార్థులకు ప్లేటులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు మంత్రి అంజయ్య, ఉపాధ్యక్షుడు ఎల్ఐసి ముక్క శ్రీనివాస్, దొంతుల లక్ష్మినారాయణ, ముక్క విజయ్‌కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, పలువురు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న గృహలక్ష్మి పథకం దరఖాస్తుల స్వీకరణ

మెట్‌పల్లి - ప్రభాతవార్త :




మెట్‌పల్లి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమీషనర్ జగదీశ్వర్‌గౌడ్ గృహ లక్ష్మి పథకం సంబంధించిన దరఖాస్తులను స్వీకరణ కేంద్రంలో పలువార్డుల నుండి మంగళవారం స్వీకరించారు ఈమేరకు కమీషనర్ జగదీశ్వర్‌గౌడ్ మాట్లాడుతూ పట్టణంలోని 26వార్డుల ప్రజలు గృహలక్ష్మి పథకం ద్వారా నూతన భవన నిర్మాణం కోసం అందిస్తున్న తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న మూడు లక్షల నిధులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇంతవరకు దాదాపు 120వరకు దరఖాస్తులు వచ్చాయని మహిళలపై పేరు మీద ఉన్న సొంత స్థలం నుండి ఇల్లు లేని పట్టణ నిరుపేదలు ఈ గృహలక్ష్మి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ వెంకటలక్ష్మి, మున్సిపల్ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో నేడు బ్యాటరీ ట్రై సైకిల్ ఎంపిక శిబిరం

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో కోరుట్ల నియోజకవర్గంలో పరిధిలోని కోరుట్ల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాయలంలో నేడు ఉదయం 10గం.లకు దివ్యాంగులకు బ్యాటరీ ట్రై సైకిల్ ఎంపిక శిబిరంను నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కాగా ఇట్టి శిబిరంలో 80శాతం కల్గిన దివ్యాంగులకు బ్యాటరీ ట్రై సైకిల్‌లను అందజేయనున్నారు. ఈమేరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇట్టి శిబిరానికి హాజరయ్యే దివ్యాంగులు తమ సదరం సర్టిఫికేట్, ఆదాయ ధృవీకరణ పత్రం, యుడిఐడి కార్డు, కుల ధృవీకరణ పత్రం, నివాస ధృవీకరణ పత్రం, ఆధారు కార్డు, రేషన్ కార్డుల కాపీలను వెంట తీసుకరావాలని తెలిపారు.

## ఓకేషనల్ ప్రథమ సంవత్సరంలో అకౌంట్స్, టాక్సేషన్‌లో 30ఖాళీలు

**-అర్హులైన విద్యార్థులు ఈనెల 14లోపు దరఖాస్తు చేసుకోవాలి**

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :

మెట్‌పల్లి తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల కళాశాలలో ఓకేషనల్ ప్రథమ సంవత్సరంలో అకౌంట్స్, టాక్సేషన్ యందు 30సీట్లు ఖాళీలున్నాయని అర్హులైన విద్యార్థులు ఈనెల 14లోపు దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.సరిత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ అర్హులైన విద్యార్థిని విద్యార్థులు తమ ఒరిజినల్ సంబంధితా సర్టిఫికేట్‌లతో కళాశాలలో హాజరు కావాలని సూచించారు.

## పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు వేయించాలి

వెల్గటూర్,ప్రభాతవార్త :



గాలికుంటు వ్యాధి నివారణకు ముందు జాగ్రత్త చర్యగా ఉచితంగా వేసే టీకాలను రైతులు తమ పశువులను వేయించాలని వెల్గటూర్ పశువైద్యాధికారి శ్రీప్రియ కోరారు.జగిత్యాల జిల్లా వెల్గటూర్ ఉమ్మడి మండలంలోని గుల్లకోట గ్రామంలో మంగళవారం ఉచిత పశువైద్యా శిబిరాన్ని నిర్వహించారు.గ్రామంలోని 292 ఆవులు,ఎద్దులు,376 గేదెలకు గాలికుంటు,లంపి స్కిన్ వ్యాధి నివారణకు టీకాలు వేసినట్లు వైద్యాధికారి తెలిపారు.ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి సోకిన పశువుల్లో తీవ్ర జ్వరం,కాలిగిట్టల మధ్య పగుళ్లు,నోటిలో పుండ్లు పడడం,బాగా నిరసించిపోవడం,పాల దిగుబడి తగ్గిపోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయని తెలిపారు.పశువుల్లో వస్తున్న వ్యాధి నివారణకు ఏర్పాటు చేస్తున్న గాలికుంటు టీకాల ఉచిత శిబిరాన్ని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని పశువైద్యాధికారి శ్రీప్రియ కోరారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పొన్నం తిరుపతి గౌడ్,సింహాచలం జగన్,గొల్లపల్లి మల్లేష్‌గౌడ్,జిలెల్ల కనకయ్య,పశు వైద్యా సిబ్బంది ఆకుల నాగరాజు,కుమారస్వామి,పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గద్దర్‌కు ఆదర్శమాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘన నివాళులు

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



ప్రజా గాయకుడు గద్దర్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసూ్త పట్టణంలోని ఆదర్శ మాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని పాతబస్టాండ్ శాస్త్రి చౌరస్తా వద్ద రహదారిపై కొవ్వొత్తులతో సోమవారం రాత్రి ఘన నివాళులర్పించారు. ఈమేరకు వారు మాట్లాడుతూ విప్లవ గొంతుక, ప్రజాయుద్ధ నౌక గద్దర్ శకం ముగిసిందని తన పాటలతో ఎంతో మందిని ఉర్రూతలూగించిన గొంతూ పూర్తిగా మూగపోవడం దు:ఖదాయకమని తెలిపారు. గద్దర్ తెలుగు ప్రజల తరుపున చేసిన పోరాటం ఆలుపెరుగనిదని ఆయన తెలుగు ప్రజల గుండెల్లో ఎప్పుడు విప్లవ పాటల రూపకంగా చిరస్మరణీయంగా నిలిచిపోతారాని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ మాల సంక్షేమ సంఘ అధ్యక్షుడు రాసమల్ల సురేష్, సంఘ సభ్యులు కావాలి బాలకిషన్, బంటు సత్య స్వామి, మ్యేకల శ్రీనివాస్, ఓగొలపు శేఖర్, రాసమల్ల చిన్నగంగాధర్, చందు, సంతోష్, సదానంద్, నర్సయ్య, ఈర రవీంధర్, పులి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## అధికారుల తీరుపై ప్రజల ఆగ్రహం

**-ప్రజలపై దురుసుగా ప్రవర్తించిన అధికారిపై చర్యలు తీసుకోవాలి**

మల్లాపూర్ - ప్రభాతవార్త :

ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా గృహలక్ష్మి పథకం కింద ఇండ్లు లేని నిరుపేదలకు ఎంపిడిఒ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసిన సంగతి తెలిసిందే. కాగా ఇండ్లు లేని నిరుపేదలు కష్టపడి దరఖాస్తులు తయారుచేసుకుని మల్లాపూర్ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్ వద్ద తమ దరఖాస్తులను సమర్పిస్తున్నారు. ఈ క్రమంలో సంబంధిత కౌంటర్ ఇంచార్జిగా వ్యవహరిస్తున్న సీనయర్ అసిస్టెంట్ మహేష్ ప్రజల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నారాని, తమ పట్ల ఇష్టారుసారంగా వ్యవహరిస్తున్నారాని ఆరోపిస్తూ ప్రజలు ఆయనపై మంగళవారం ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్కడున్న ఓ వ్యక్తి సంబంధిత సంఘటనను వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్టు చేయడం పట్ల మండల వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. సంబంధితాధికారిపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలను కోరుతున్నారు.

## సాయ శాఖ,ప్రణాళిక శాఖ సిబ్బందికి శిక్షణా కార్యక్రమం నిర్వహణ

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

అర్థ గణాంక శాఖ హైదరాబాద్ నుండి ప్రణాళిక శాఖ సహాయ సంచాలకులు హరికృష్ణ,శ్రీనివాస్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో సాగుదారులకు లెక్కలు తెలియజేయుటకు వ్యవసాయ శాఖ ద్వారా నిర్వహించే గణన గురించి ప్రణాళిక శాఖ,వ్యవసాయ శాఖ సిబ్బందికి శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగిం దని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రణాళిక అధికారి

# తారు వేశారు... మట్టి పోయడం మరిచారు

కోనరావుపేట, ప్రభాతవార్త

వాహనదారులు ఇబ్బందులు తలెత్తకుండా రోడ్డు వ్యవస్థను మెరుగు పరిచేందుకు అన్ని గ్రామాలకు తారు రోడ్డు వేశారు. సదరు కాంట్రాక్టర్ మాత్రం తారు వేసిన చోట పక్కకు మట్టి పోయడం మరిచారు. దీంతో తరచూ రోడ్డు ప్రమాదాలకు జరుగుతున్నాయి. తారు వెంట ప్రయాణం చేయాలంటేనే వాహనదారు ఇబ్బందులు పడుతున్నారు. కోనరావుపేట మండలంలోని నిజామాబాద్ గ్రామానికి ఇటీవల తారు రోడ్డు వేసి, పక్కకు మట్టి పోయడం మరిచారు. రోడ్డు పై వెళ్లుతున్న వాహనాలకు ఎదురుగా వచ్చే వాహనాలకు కోసం దిగితే ప్రమాదం జరిగే పరిస్థితి నెలకొంది. దీంతో వాహనాల రాకపోకలకు తిప్పలు తప్పడం లేదు. కేవలం నిజామాబాద్ గ్రామానికే పరిమితం కాకుండా ఇటీవల కొత్తగా పోసిన తారు రోడ్ల పరిస్థితి ఇదే మాదిరిగా ఉన్నాయి. తారు రోడ్డు నిర్మాణం పూర్తి అయినవెంటనే పర్యవేక్షించాల్సి న ఇంజనీరింగ్ అధికారులు పట్టించుకోకపోవడంతోనే కాంట్రాక్టర్ తారు రోడ్డు మాత్రమే వేసి, మట్టిపోయడం మరిచిపోయారని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ విషయమై నిజామాబాద్ యువకులు సర్పంచ్



కేతిరెడ్డి అరుణకు ఫిర్యాదు చేయగా, సంబంధిత ఇంజనీరింగ్ అధికారుల దృష్టికి తీసుకవెళ్లి సమస్యను పరిష్కరిం చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, తారు రోడ్డు పక్కన వాహనాలు ప్రమాదాలకు గురి కాకుండా మట్టి పోసేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# హాథ్ సే హాథ్ జోడో కార్యక్రమంలో భాగంగా గడప గడపకు కాంగ్రెస్ పార్టీ

ఎలిగేడు, ప్రభాతవార్త :



సాయంత్రం ఎలిగేడు మండల కేంద్రంలో పాదయాత్రగా ప్రతి గడపకు వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకొని ప్రజలతో అడుగులో వేసుకుంటూ పాదయాత్ర చేయడం జరిగింది అని, ఈ గ్రామంలో నేను పాదయాత్ర చేస్తుంటే అనేక సమస్యలు ప్రజలు మాకు వివరించడం జరిగింది. రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మీకు ఎలాంటి సమస్లయు, ఇబ్బందులు రాకుండా ఉంటాయని, కాంగ్రెస్ పార్టీ పేద ప్రజలందరికీ అండగా నిలిచి గొప్ప సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని ఈ సందర్భంగా ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ బిఆర్ఎస్ ప్రభుత్వం, బిజెపి ప్రభుత్వాలు గ్యాస్, పెట్రోల్, నిత్యవసర ధరలు పెంచి పేద ప్రజల నడ్డి విరుస్తుంది అని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎలిగేడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సామ రాజేశ్వరరెడ్డి, అర్షనపల్లి వెంకటేశ్వరరావు, కొరుకంటి వెంకటేశ్వరరావు, దుగ్యాల సంతోష్ రావు, సింగి రెడ్డి, రాంచందం రెడ్డి, తాటికొండ రమేష్‌బాబు, అమ్ముల రమేష్, అ మ్ముల శ్రీను, కొండ తిరుపతి, రంగు శ్రీను, జాని, విక్రమ్, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామ యువకులు పాల్గొన్నారు.

## వార్తకు స్పందన....
## ఎట్టకేలకు మల్యాలకు తహశీల్దార్ (ఎఫ్ఏసి) నియామకం

మల్యాల, ప్రభాత వార్త:

ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా తహశీల్దార్ బదిలీల క్రమంలో మల్యాల తహశీల్దార్ కూడా బదిలీ అయిన నేపథ్యంలో తదుపరి అధికారిని నియమించకపోవడం వల్ల మల్యాల మండలంలో రైతులు, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై వార్త దినపత్రికలో మల్యాలకు తహశీల్దార్... నయాబ్ తహశీల్దార్ కావలను... అనే శీర్షికన వచ్చిన వార్త కు స్పందన లభించింది. ఈ మేరకు ఇటీవలే బదిలీపై వచ్చిన కొడిమ్యాల మండలం తహశీల్దార్ డి. నరేష్ కు పూర్తి అదనపు బాధ్యతతో (ఎఫ్ఏసి) మల్యాల మండల తహశీల్దార్ గా నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు మల్యాలలో ఆయన మంగళవారం రోజు విధులకు హాజరయ్యారు. కాగా తహశీల్దార్ పోస్టులో ఇంకా ఎవరిని భర్తీ చేయలేదు.

## గృహలక్ష్మి స్కీమ్ కు సమీపిస్తున్న గడుపు స్వీకరించని దరఖాస్తులు

వీణవంక, ప్రభాత వార్త:

రాష్ట్ర ప్రభుత్వం ఇండ్లు లేకుండా స్వంత స్థలం కలిగిన పేదలకు గృహ లక్ష్మి స్కీం ద్వారా అందించేందుకు ఆగస్టు 10 వరకు గడువు ప్రకటించింది. దీంతో పేదలు దరఖాస్తులు చేసుకోవడానికి సోమవారం నుండి మీసేవ, మండల కార్యాలయాలు చుట్టూ తిరిగిన అధికారులు మాకేలాంటి సమాచారం లేదని చెప్పడంతో దరఖాస్తుదారులు ఆందోళన చెందుతున్నారు. వెంటనే ప్రభుత్వం దరఖాస్తులు గడువు పొడగిస్తూ మండల స్థాయిలో దరఖాస్తులు తీసుకోవాలని బిజెపి అసెంబ్లీ కన్వీనర్ మాడ గౌతం రెడ్డి, బిజెపి నేతలు మోటం వెంకటేష్, ఉడుత కుమార్ లు కోరారు.

## ఉచిత వైద్య శిబిరానికి స్పందన

కోరుట్ల టౌన్, ఆగస్టు 8, ప్రభాతవార్త

పట్టణంలోని మహిళా కోటి నవదుర్గా లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల ఆధ్వర్యంలో స్థానిక వాసవీ కళ్యాణ భవనంలో కరీంనగర్ రేకుర్తి కంటి వైద్యశాఖ సహకారంతో నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా రేకుర్తి వైద్యులు ప్రభాకర్ సుమారు 70మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. వీరిలో 35మందిని ఉచితంగా ఆపరేషన్ కొరకు ఎంపిక చేసి స్వంత బస్సులో రేకుర్తి కంటి ఆస్పత్రికి తరలించారు. ఈ కార్యక్రమంలో జోన్ చైర్మెన్ అల్లాడి శోభ, క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు వనపర్తి రమ్య, కుందారపు ప్రేమలత, కోశాధికారి రాధిక, క్లబ్ సభ్యులు వందన, కవిత, కమల, హిమబిందు, రజిత, గీతారాణి తదితరులు పాల్గొన్నారు.

## కొలనూర్ విద్యార్ధులకు టై, బెల్ట్, షూస్, ఐడెంటిటి కార్డ్స్ పంపిణీ

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలం కొలనూర్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల కోరిక మేరకు 80 మంది విద్యార్థులకు మన ఊరు - మన బడి వేదికలోని దాతలు 25000 రూపాయలు విరాళాలు జమచేసి, విద్యార్థులకు టై, బెల్ట్, షూస్, ఐడెంటిటి కార్డ్స్ అందించారు. విద్యార్థులందరికి ఆర్థిక స్థితిగతులు ఒకే విధంగా లేవని, విద్యార్థులు ఏకరీతిగా కనిపించుటకు సహాయం చేయాలనే సూచనతో విరాళాలు సేకరించి వేదిక నాలుగవ వార్షికోత్స వం సందర్భంగా విద్యార్థులకు అందించామని వేదిక సభ్యులు జీగురు ఐలయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ సామ మనమ్మ మాట్లాడుతూ... విద్యార్థులు గురుకులాల్లో సీట్లు సాధించారన్నారు. మన ఊరు మన బడి వేదిక తరపున అడిగిన సందర్భాల్లో సహాయ సహకారాలు అందించడం కూడా మేము పూర్తి స్థాయిలో పనిచేయడానికి ఉపకరించిందని ఉపాధ్యాయులు తోట రాజు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఉపయోగకరమైన వస్తువులు అందించినందుకు ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ స్వామి కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులకు బ్యాగులు అందించాలనే ఉద్దేశ్యంతో పాఠశాల ఉపాధ్యాయులు తోట రాజు, చైర్మన్ పెండెం శ్రావణ్ 2000 వేదికపై విరాళంగా అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సామ మణెమ్మ, ఉప సర్పంచ్ సంపత్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ స్వామి, వేదిక బాధ్యులు జీగురు ఐలయ్య, విద్యా కమిటి చైర్మన్ పెండెం శ్రావణ్, ఉపాధ్యాయులు శోభరాణి, మంగమ్మ, తోట రాజు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఛలో కోరుట్ల వాల్ పోస్టర్ ఆవిష్కరణ

కథలాపూర్, ప్రభాతవార్త

ఈ నెల 13న కోరుట్లలో నిర్వహించే పద్మశాలీ రాజకీయ యుద్ధబేరి పోస్టర్‌ను మండల కేంద్రంలోని పద్మశాలీ మండలాధ్యక్ష, కార్యదర్శులు గుండేటి సురేష్, వంగరి రాజారం ఆధ్వర్యంలో స్థానిక సంఘ భవనంలో మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పద్మ శాలీ యుద్ధబేరి కార్యక్రమంలో మండలంలోని 18గ్రామాల సంఘాల సభ్యులతో పాటూ పద్మశాలీలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీ సంఘ జిల్లా అధ్యక్షుడు ర ఉదర శ్రీనివాస్, రాష్ట్ర నాయకలు ఆనందం, పులి హరిప్రసాద్ పాల్గొన్నారు.




## కృష్ణవేణి లో స్పార్క్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ ల్యాబ్ ప్రారంభం

రామగిరి-ప్రభాతవార్త



స్థానిక కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో స్పార్క్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ ల్యాబ్ ను రామగిరి మండల విద్యాధికారి ఎం.సంపత్ రావు మరియు కల్వచర్ల సర్పంచ్ గంట పద్మ రమణారెడ్డి ముఖ్య అతి థులుగా పాల్గొని ల్యాబ్ ని ప్రారంబించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సర్పంచ్ పద్మ మాట్లాడుతూ పిల్లలతో సరైన పద్దతిలో ఇంగ్లీష్ మాట్లాడించేందుకు ఇంగ్లీష్ లాంగ్వేజ్ ల్యాబ్ ఏర్పాటు వారి అభివృద్దికి కృషి చేస్తున్న యాజమాన్యాన్ని అభినందించారు. ఎంఈఓ సంపత్‌రావు మాట్లాడుతూ కేవలం హైదరాబాద్ నగరం లాంటి కార్పోరేట్ స్కూల్స్ లో మాత్రమే ఉండే ఇలాంటి ల్యాబ్ ను కల్వచర్ల లాంటి గ్రామ స్థాయికి తీసుకొచ్చి ఎన్నో వ్యయ ప్రయాసలు పడి పాఠశాలలో ఏర్పాటు చేసిన యాజమాన్యాన్ని ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాల చందుపట్ల తిరుపతి రెడ్డి అద్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బర్ల శ్రీనివాస్, డైరెక్టర్స్ శ్రీదర్‌బాబు, రంజిత్ రెడ్డి, అనిల్ కుమార్ రెడ్డి, స్పార్క్ కోఆర్డినేటర్ రవి కుమార్, మధులత మరియు పోషకులు. ఉపాధ్యాయుని, పాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్ఐ శ్రీధర్ ను శాలువాతో సన్మానించిన ఓదెల నాయకులు

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలానికి నూతనంగా వచ్చిన పోత్కపల్లి ఎస్ఐ ఎన్. శ్రీధర్ ను ఓదెల గ్రామ మాజీ సర్పంచ్ బిఆర్ఎస్ నాయకులు ఆకుల మహేందర్, ఓదెల గ్రామ శాఖ అధ్యక్షులు పోలోజు రమేష్, హరిపురం మాజీ సర్పంచ్ మహేందర్ రెడ్డి, ఆకారపు సదానందం చారి, గ్రామశాఖ మాజీ అధ్యక్షులు నూతి శంకర్, నూతి శ్రీను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.

## గోదావరిలో కొట్టుకువచ్చిన మృతదేహం లభ్యం

కడెం, ప్రభాతవార్త :

నిర్మల్ జిల్లా కడెం మండలం చిన్నబెల్లాల్ గ్రామ సమీపంలోని గోదావరిలో సోమవారం రోజున సాయంత్రం లభ్యమైన మృతదేహం వివరాలను పోలీసులు మీడియాకు వెల్లడించారకు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జగిత్యాల జిల్లా రాయకల్ మండలం వీరాపూర్ గ్రామానికి చెందిన శనిగారపు దేవయ్య(72) సంవత్సరాల వృద్దునిగా గుర్తించి పోలీసులు దేవయ్య గత ఆదివారం రోజున ఇంటి నుంచి బయలుదేరినట్లుగా కుటుంబ సభ్యులు పోలీసులకు తెలిపి ఫిర్యాదు చేశారన్నారు. ఈ మేరకు మంగళవారం రోజు కడెం పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు కడెం ఏఎస్సై భీంరావు తెలిపారు. మృతదేహాన్ని పంచనామా నిర్వహించి కుటుంబ సభ్యులకు కడెం పోలీసులు అప్పగించారు.

## ఓటు హక్కును ప్రతీ ఒక్కరు వినియోగించుకోవాలి

కడెం, ప్రభాతవార్త :

నిర్మల్ జిల్లా కడెం మండలంలోని మాసాయిపేట్ సర్పంచ్ రామగౌడ్ ప్రతీ ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. గ్రామంలో నూతనంగా వచ్చిన ఓటర్లకు ఓటు హక్కు పత్రాలను పంపిణీ చేస్తూ మాట్లాడారు. ప్రజాస్వామ్య పద్దతిలో జరిగే ఎన్నికలలో ప్రతీ ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు పంజాల నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సిపిఆర్ లేదా గుండె, ఊపిరితిత్తుల పునరుజ్జీవన శిక్షణ శిబిరం

### ప్రారంభించిన రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్‌కుమార్

కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త: విద్యార్థి దశలోనే నేటి యువతకు ఆరోగ్య పరిరక్షణ సూత్రాలను, ఆనందమయ జీవితానికి కావల్సిన లక్షణాలను, ప్రాణాపాయ దశలో ఉన్న రోగులకు సిపిఆర్ లాంటి ప్రథమ చికిత్స పద్ధతులను ప్రాధ్యాంశంగా తీసుకొని నేర్పించాల్సిన సమయం ఆసన్నమైందని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు లయన్ బోయినపల్లి వినోద్‌కుమార్ అన్నారు. మంగళవారం రెనే హాస్పిటల్, శాతవాహన లయన్స్ క్లబ్ సంయుక్తంగా రెనే ఆసుపత్రి సెమినార్ హాల్‌లో ఏర్పాటు చేసిన సిపిఆర్ లేదా గుండె, ఊపిరితిత్తుల పునరుజ్జీవన శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వినోద్‌కుమార్; రెండవ ఉప గవర్నర్ లయన్ లింగరాజు కోదండరాములు మాట్లాడుతూ.. సిపిఆర్ శిక్షణ యువతకు ఇవ్వడం వల్ల మేలు ఎక్కువగా కలుగుతుందని, లయన్స్ సంస్థ ద్వారా అవసరార్థులకు ఉచిత సేవలను నిరంతరం చేస్తున్నామని తెలిపారు. సిపిఆర్ శిక్షణను సెలబస్‌లో చేర్చడం వల్ల అనేక ప్రాణాలు నిలబడతాయని అభ్యర్థింఇచారు. ఈ సందర్భంగా శాతవాహన లయన్స్ క్లబులో సభ్యత్వం తీసుకున్న లయన్ వినోద్‌కుమార్‌కు లయన్ పిన్నును ప్రధానం చేసి సంస్థలోకి ఆహ్వానించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో డాక్టర్ దీక్షిత్ బొజ్జ నేతృత్వంలో సిపిఆర్ శిక్షణను వివరించి, ప్రదర్శించి, ప్రతి ఒక్క లయన్ సభ్యుడు, విద్యార్థుల చేత చేయించి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ చైర్మన్ డాక్టర్ బంగారి స్వామి, యాదగిరి శేఖర్, లయన్ కెప్టెన్ డాక్టర్ బుర్ర మధుసూదన్‌రెడ్డి, రజనీ ప్రియదర్శిని, డాక్టర్ రవీంద్రా చారి, గుండె వైద్య నిపుణులు డాక్టర్ దినకర్ తాటీమల్ల, డాక్టర్ యోగేందర్, డాక్టర్ నిఖిల్ లక్ష్మణ్, డాక్టర్ దామోదర్‌రెడ్డి, డాక్టర్ లతిష్ రెడ్డి, డాక్టర్ కృష్ణారెడ్డి, ఉపాధ్యాక్షులు మేకల అరవింద్ బాబు, డిసిఎస్ రమణారెడ్డి, ఆర్‌సిలు జి.లక్ష్మయ్య, పెద్ది విద్యాసాగర్, గట్టు రాజయ్య, జెడ్‌సిలు సంపత్ కుమార్, సీతారాంరెడ్డి, శాతవాహన క్లబ్ కార్యదర్శి డాక్టర్ ఏ.లక్ష్మారెడ్డి, కోశాధికారి కోట సత్యం తదితరులు పాల్గొన్నారు.





## మహిళల భద్రత పై విద్యార్థులకు అవగాహన కల్పించిన షీ టీం



ఓదెల, ప్రభాత వార్త: ఓదెల మండలంలోని పోత్కపల్లి, ఓదెల కస్తూరిబా హైస్కూల్ లో మంగళవారం రామగుండం కమిషనరేట్ పరిధిలో పెద్దపల్లి షీ టీం పి. మల్లారెడ్డి అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్, సురేష్, స్నేహలత మహిళా కానిస్టేబుల్ ఆధ్వర్యంలో 8వ, 10వ తరగతి విద్యార్థులకు మహిళా ల భద్రత గూర్చి తెలుపుతూ ఎవరైనా ప్రేమ పేరుతో వేదించిన బస్సు ప్రయాణంలో గాని, కాలేజికి వెళ్ళి వచ్చే సమయంలో గాని ఎవరైనా వేధించిన, అసభ్యకరంగా ప్రవర్తించిన, అశ్లీల చిత్రాలు పంపిన షీ టీం వాట్సాప్ 6303923700 కు ఫోన్ చేస్తే చాలు వెంటనే దగ్గరలో ఉన్న పోలీస్ రక్షిస్తుంది అని భరోసా తో పాటు హాక్ ఐ ఆప్ ఉపయోగిస్తే క్షణాల్లో మాట్లాడుతూ.... విద్యార్థునులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గూర్చి సోషల్ మీడియా, ఇన్స్టా గ్రామ్, ఫేస్ బుక్ వాటిలో ఫోటోలు షేర్ చేయడం వల్ల కలిగే నష్టాల గురించి వివరించారు. అజ్ఞాత వ్యక్తులు ఇచ్చే పార్సల్స్ చేరవేయడం, 18 సంవత్సరాల లోపు విద్యార్థులు వాహనాలు నడపటం వంటి విషయాలు ఇబ్బంది కర పరిస్థితులు ఉంటాయని, వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జీ ప్రధానోపాధ్యాయులు ఏబూసి శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమంను ప్రారంభించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : లక్ష్మీ గణేష్ సేవా సమితి జగిత్యాల వారి ఆధ్వర్యంలో గణేష్ ఆలయం ఆవరణలో 200 మందికి ప్రతి మంగళవారం చేపట్టే అన్నదాన కార్యక్రమం ప్రారంభించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్.అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ రాష్ట్రంలో ధర్మ రక్షణకు దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తున్నారని,నియోజకవర్గంలో దాదాపు అన్ని ఆలయాలకు నిధులు కేటాయించడం అదృష్టంగా భావిస్తున్నానని ఈ అవకాశం కల్పించిన కెసిఆర్‌కు జగిత్యాల ప్రజలకు ధన్యవాదాలు అని అన్నారు.దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తామని,తిరుమల తిరుపతి తరహాలో యాదాద్రిలో శరవేగంగా అభివృద్ధిపనులు ముమ్మరంగా సాగుతున్నాయని కరీంనగర్ ఉమ్మడి జిల్లాపరిధిలోని ధర్మపురి,వేములవాడ,కొండగట్టు తదితర దేవాలయాలు అభివృద్ధికోసం సిఎం కెసిఆర్ కృషి చేస్తున్నారని సంజయ్ తెలిపారు. లౌకిక ప్రజాస్వామ్య దేశంలో అన్నిమతాలను గౌరవిస్తామని, మజీదులకు, చర్చిలకు సైతం నిధులు కేటాయించడం జరిగిందని, మన మతాన్ని ప్రేమిస్తూ ఇతర మతాలను గౌరవించాలని కోరారు.నిరుపేదలకు అన్నదానం చేయడం చాలా అభినందనీయ అని,సంపాదిస్తూ కొంత దానం చేయడం గొప్ప విషయం అని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎల్జి రమేష్,సామాజిక కార్యకర్త తవుటు రాంచంద్రం, ఆలయ కార్యవర్గం, కొటగిరి శ్రావణ్, జిల్లా ప్రభాకర్, యాదగిరి మారుతిరావు,వంజర్ల కిషన్, జలేంధర్‌రావు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## సిపిఎస్ రద్దుకై యుఎస్‌పిఎస్ తలపెట్టిన దశలవారి పోరాట కార్యక్రమాలను విజయవంతం చేయండి

### డిటిఎఫ్ నాయకులు అమృత కిషోర్



ఓదెల, ప్రభాత వార్త: సిపిఎస్ రద్దుకై ఈనెల 12న జిల్లా కేంద్రాల్లో, సెప్టెంబర్ 1న హైదరాబాద్ ఇందిరాపార్క్‌లో తలపెట్టిన ధర్నాను విజయవంతం చేయాలని డిటిఎఫ్ నాయకులు అమృత కిషోర్ విజ్ఞప్తి చేశారు. ధర్నాకు సంబంధించిన కరపత్రాలను మంగళవారం జడ్‌పిహెచ్‌ఎస్ ఓదెలలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సిపిఎస్ రద్దు అంశాలతో పాటు 317 జీవో బాధితుల అంశం, బదిలీలు, పదోన్నతులు, పిఆర్‌సి, ఈహెచ్ఎస్, ఖాళీల భర్తీ, నూతన జాతీయ విధానం రద్దు అంశాం పాఠశాలల్లో స్కావెంజర్లు, మౌళిక సదుపాయాలు వంటి అనేక అంశాలను ప్రభుత్వం పరిష్కరించకుండా తాత్సారం చేస్తుందని, విద్యారంగాన్ని బలోపేతం చేయాల్సిన ప్రభుత్వాలు నీరుగారుస్తున్నాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు కొంపెల్లి లక్ష్మణ్ డిటిఎఫ్ నాయకులు చంద్రమౌళి, శ్రీనివాస్, కిరణ్, గట్టయ్య, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ సర్వే బృందం పరిశీలన



ఎండపల్లి,ప్రభాతవార్త : జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలో (ఎస్ఎస్‌జి) 2023లో భాగంగా జగిత్యాల జిల్లాలోని 26 గ్రామాలలో శాంపిల్ సర్వే బృందం పరిశీలనలో భాగంగా మంగళవారం ఎండపల్లి మండలం అంబారిపేట్ గ్రామాన్ని పరిశీలించడం జరిగింది. ఈ సర్వే బృందం పరిశీలనలో భాగంగా గ్రామంలోని 15 ఇండ్లను శాంపిల్‌గా సందర్శించి అట్టి ఇండ్లలో వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్వహణ, తడి పొడి చెత్త నిర్వహణ, ఇంకుడు గుంత నిర్వహణపై ఇంటి సభ్యులతో చర్చించడం జరిగింది. వీటితో పాటు గ్రామంలోని ప్రభుత్వ కారాలయాల సందర్శనలో భాగంగా గ్రామ పంచాయతీ కార్యాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,ప్రభుత్వ పాఠశాల,అంగన్వాడీ కేంద్రం,ఆంజనేయ మందిరాన్ని సందర్శించి అక్కడ మరుగుదొడ్డి నిర్వహణ,ఇతర పారిశుద్ధ్య కార్యక్రమాలపై నిర్వాహకులతో చర్చించడం జరిగింది.చివరగా గ్రామంలో మురికినీటి నిర్వహణలో భాగంగా మురికి కాలువ చివరన నిర్మించిన సామూహిక ఇంకుడు గుంతను,సెగ్రిగేషన్ షెడ్‌ను సందర్శించి అక్కడ చెత్తవేరు చేయువిధానం,సేంద్రియ ఎరువుల తయారీ,హానికర వ్యర్థాల నిర్వహణను పరిశీలించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దుర్గం లక్ష్మి,అడిషనల్ డిఆర్డీవో నరేష్,డిఎల్‌పిఓ కనకదుర్గ,ఎంపిడిఓ ఆకుల సంజీవరావు,ఎంపిఓ శ్రీనివాస్,ఎపిఓ అనిల్,ఎపియం చంద్రకళ,ఐసిడిఎస్ సూపర్వైజర్ ఆండాళ్,ఎస్బీఎం కో ఆర్డినేటర్ హరిణి తదితరులు పాల్గొన్నారు.

## బ్లూకోల్ట్స్, పెట్రోకార్ విభాగాల పోలీసులు సత్వర సేవలందించాలి

### కరీంనగర్ పోలీస్ అడిషనల్ కమీషనర్ సీ.రాజు

కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:బ్లూకోల్ట్స్, పెట్రోకార్ విభాగాలకు చెందిన పోలీసులు డయల్ 100 లేదా ఇతర మార్గాల ద్వారా ఏదైన ఫిర్యాదులు అందిన వెంటనే నిమిషాల వ్యవధిలో సదరు ప్రాంతానికి చేరుకుని ప్రజలకు సేవలందించాలని కరీంనగర్ పోలీస్ అడిషనల్ కమీషనర్(పరిపాలన) సి.రాజు అన్నారు. వేగవంతంగా ప్రజలకు అందించే సేవల ద్వారా పోలీస్ శాఖ ప్రతిష్ట పెంపొందుతుందని చెప్పారు. బ్లూకోల్ట్స్, పెట్రోకార్ విభాగాలకు చెందిన పోలీసులకు సోమవారం కరీంనగర్ కమీషనరేట్ కేంద్రంలో శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ అడిషనల్ కమీషనర(పరిపాలన) సి.రాజు మాట్లాడుతూ.. నేరాలు జరిగేందుకు ఆస్కారం ఉన్న ప్రాంతాల్లో గస్తీలు ముమ్మరంగా నిర్వహించాలన్నారు. గతంలో నేరాలకు పాల్పడిన పాత నేరస్తుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని చెప్పారు. అక్రమ, అసాంఘిక కార్యకలాపాలు పూర్తిగా నియంత్రించబడేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలకు వేగవంతంగా సేవలందించేందుకు ప్రాధాన్యతనివ్వాలని తెలిపారు. విధి నిర్వహణలో సమర్థవంతమైన సేవలందించి, పోలీస్ శాఖ పేరు ప్రతిష్టలను పెంపొందించే ప్రతి మంచి పనికి రివార్డులను అందిస్తామని ప్రకటించారు. బ్లూకోల్ట్స్, పెట్రోకార్ విభాగాలకు చెందిన పోలీసులు అందించే సమర్థవంతమైన విధులు, సేవలను రికార్డుల్లో రాయాలని సూచించారు. శిక్షణల ద్వారా బోధించే ప్రతి అంశాన్ని శ్రద్ధాసక్తులతో ఆలకించాలని, ఈ విషయాలు విధి నిర్వహణ సందర్భంగా



ఉపయోగపడుతుందనే విషయాన్ని గుర్తించి అంకితభావంతో విధులను నిర్వహించాలని చెప్పారు. నిర్లక్ష్యంగా వ్యవహరించే పోలీసులపై శాఖాపరంగా క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ కాశయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆందోళనలో యూరఫ్ భాదితులు

- యురఫ్ పంపిస్తానని గల్ఫ్ ఎజెంట్ల మోసం
- 150 మందిని మోసం చేసిన వైనం
- ఒక్కోరి వద్ద 3 నుండి 4లక్షలు వసూలు
- 1 లక్ష 50 వేల జీతం ఇప్పిస్తామని మోసం
- కొందరికి డబ్బులు తీసుకోని రసీదు ఇచ్చిన వైనం
- సూమారు 5 కొట్ల పైనే మోసం
- పోలీసులకు ఫీర్యాదు చేసిన బాధితులు



**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** ఉన్న ఊరును కన్న తల్లిదండ్రులను కుటుంబసభ్యులను వదిలి గల్ఫ్ దేశాలు వెల్లి నాలుగు పైసలు సంపాదించుకోని పిల్ల పాపలతో సంతోషంగా ఉందామని అనుకుంటున్న అమాయకులను, గల్ఫ్ కార్మికులు కొందరు నకిలి గల్ఫ్ ఎజెంట్‌లు మాయ మాటలు చెప్పి డబ్బులు వసూలు చేసి ఉడాయించిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. జగిత్యాల జిల్లాలోని జగిత్యాల, మెట్‌పల్లి, కొరుట్ల డివిజన్‌లలో అనేక మంది గల్ఫ్ వెళ్లుతారు. కాగా గ్రామాలలో వ్యవసాయం చేసి, శుభాకార్యాలు చేసి, అనారోగ్యల పాలై అప్పులు చేసి వాటిని తీర్చాడానికి గల్ఫ్ దేశాలు వేల్లి నాలుగు పైసలు సంపాదించుకుంటామని సిద్ధపడుతారు. వీరు గల్ఫ్ దేశాలు వెల్లడానికి ఇతరుల వద్ద అప్పులు చేస్తారు. అదే అదునుగా చూసి కొందరు గల్ఫ్ ఎజెంట్లు మీరు అనుకున్న దేశాలకు పంపిస్తామని మాయ మాటలు చేప్పి డబ్బులు తీసుకోని మొదట పాస్ పోర్ట్ తీసుకుంటారు. విసా వస్తదంటు మరి కోన్ని డబ్బులు కావాలని లక్షలలో వసూలు చేస్తారు.ఈ నకిలీ ఎజెంట్లు గల్ఫ్ దేశాలకు పంపించలేక కాలయాపన చేస్తు ఉంటారు. బాదితులు ఎకమై ఎత్తిడి తేగానే నకిలి ఎజెంట్లు ఆఫీలను తలాలు వేసి పరార్ అవుతుంటారు. ఇదే సంఘటన జగిత్యాల జిల్లా కేంద్రంలో చోటు చేసుకుంది. జగిత్యాల టౌన్ సిఐ నటేష్ కథనం మేరకు జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం సుద్దపల్లి గ్రామానికి చెందిన రాచకోండ మహేష్ అనే వ్యక్తి 70 నుంది 80 మందిని యూరఫ్ పంపిస్తానని మరో 70 మందిని ఇతర దేశాలకు పంపిస్తానని ఒక్కోక్కరి వద్ద 3 న ుండి 4 లక్షలు వసూలు చేసినాడు ఇండియా జీతం 1 లక్ష 50 వేల వరకు ఉంటుందని మోసం చేసినాడు. మొత్తం సూమారు 150 మంది బాదితులు ఉంటారని సుమారు 5 కొట్ల వరకు డబ్బులు వసూలు చేసి పారి పోయినట్లు భాదితులు పిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు . కాగా కొందరి వద్ద మహేష్ డబ్బులు తీసుకోని రసీదు ఇచ్చినాడు, మరి కొందరికి అగ్రిమెంట్ బాడ్ పేపరన వ్రాయించి ఇచ్చనాడు. కాగా గల్ఫ్ ఎజెంట్ మహేష్ వద్ద ఉండే సబ్ ఎజెంట్ మెరుగు సునిల్ గ్రామం మానాల, మండలం మల్యాలకు చెందిన ఇతను 10 మంది వద్ద యురఫ్ పంపిస్తానని డబ్బులు తీసుకోని పంపించలేదు.వీరిని విజిట్ విసాపై తీసుకేల్లి పని ఇప్పిస్తానని ఒక వేళ తీరిగి వస్తే డబ్బులు మొత్తం వాపస్ ఇస్తానని ఒప్పంద పత్రం వ్రాసి ఇచ్చినట్లు మేరుగు సునిల్ పోలీసులకు ఇచ్చిన పిర్యాదులో పేర్కొన్నారు.సునిల్ ఇచ్చిన పిర్యాదుపై రాచకొండ మహేష్ , రైతు వాసు కేసునమొదు చేసినట్లు టౌన్ సిఐ పేర్కొన్నారు. మహేష్ ను పట్టు కోవడానికి పత్యేక పోలీస్ టీం లను ఏర్పాటు చేసామని సిఐ నటేష్ పేర్కొన్నారు.

## ఈవిఎం గోడౌన్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి



**కరీంనగర్ ప్రభాతవార్త:** ఈవీఎం గోడౌన్‌ను వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈవిఎం గోడౌన్‌లను, స్ట్రాంగ్ రూమును ప్రతి మూడు నెలలకు



ఒక్కసారి పరిశీలించడం జరుగుతుందని, అందులో భాదంగా మంగళవారం కూడ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పరిశీలించడం జరిగిందని పేర్కొన్నారు. అనంతరం గోడౌన్ పరిసరాలను పరిశీలించి పలు విషయాలను గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. గోడౌన్‌లో వర్షపు నీరు రాకుండా తగు చర్యలు తీసుకోవాల్సిందిగా మున్సిపల్ కమీషనర్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ లక్ష్మీ కిరణ్, మున్సిపల్ కమీషనర్ సేవా ఇస్లావత్, ఏఓ సుధాకర్; డిఈఈ మాసూద్, కాంగ్రెస్ ప్రతినిధి మోహన చారి, బీఎస్పీ గోలి అనిల్‌కుమార్, బీజేపీ బి.రమణారావు, సిపిఐ(ఎం) ఎం.వాసుదేవ రెడ్డి, బిఆర్ఎస్ ప్రతినిధి సత్తినేని శ్రీనివాస్, టిడిపి ఎర్రబెల్లి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ఫోర్స్‌లో అట్టహాసంగా కెప్టెన్, వైస్‌కెప్టెన్‌ల ప్రమాణస్వీకారం





**కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త :** విద్యార్థులకు బాధ్యత పట్ల చక్కటి అవగాహన కల్పించాలని, బాధ్యలను నిర్వర్తింప విధానాలను తెలియపరచాలని తద్వారా సమాజంలో ఉత్తమంగా ఉంచవచ్చని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వి.నరేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక వావిలాలపల్లిలోని ఆల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్‌నెక్ట్స్ ప్రాంగణంలో వివిధ విభాగాల కెప్టెన్స్, వైస్ కెప్టెన్స్ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరై వారు మాట్లాడుతూ .. ఇటీవల కాలంలో ఎన్నికలను ప్రజాస్వామ్య పద్ధతిలో నిర్వహించడం జరిగిందని, తెలిపారు. ఎన్నికల నిర్వహించడం వలనే సంక్షేమం జరుగతుంఉదని, ప్రజలకు కావాల్సి న అవసరాలను సమకూర్చవచ్చునని అభిప్రాయ పడుతూ అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమన భారతదేశ ఎన్నికలకు ప్రత్యేకత ఉన్నదని, ప్రజలకు ఆపన్నహస్తంగా ఉంటుందని తెలుపుతూ ఎన్నికలు పెద్దన్న పాత్ర ప్రోత్సహిస్తుందని, ప్రజల మనోభావాలకు దర్పణం అని చెప్పారు. విద్యార్థులకు ప్రాథమిక దశ నుండే బాధ్యతల పట్ల చక్కటి అవగాహన కల్పించాలని, విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించడానికై ప్రతి సంవత్స రం ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని, ఈ సంవత్స రం సైతం రెట్టింపైన ఉత్సా హంతో పాఠశాలలోని వివిధ విభాగాల కెప్టెన్స్, వైస్ కెప్టెన్‌లకు ఎన్నికలు, ఎన్నికల వాతావరణం కల్పించే విధంగా నిర్వహించడం కొనసాగుతుందని చెప్పారు. పాఠశాలలోని తేజస్, సరస్, ధృవ, లక్ష్య విభాగాలకు బాలి బాలికలకు వేరువేరుగా ఎన్నికల పోటీలను నిర్వహించడం జరిగిందని తెలుపుతూ విద్యార్థుల్లో నూతన ఉత్తేజాన్ని నింపడానికై, శక్తి సామర్థ్యాలను పెంపొండించడానికై ప్రత్యేకంగా సామాజిక స్పృహను కల్పించడానికై ఎన్నికలను అట్టహాసంగా కరోనా ప్రోటోకాల్‌ను పాటిస్తూ నిర్వహించడం జరిగిందన్నారు. అనంతరం విద్యార్థుల చేత ప్రమాణం చేయించారు. తోటి విద్యార్థులు ఎన్నికైన వారికి శుభాభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## దశాబ్దాల కాలం పాలించిన కాంగ్రెస్ ప్రజలకు ఒరగబెట్టిందేమీ లేదు

– ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి




**పెద్దపల్లి, ప్రభాతవార్త :** దశాబ్దాల కాలం పాలించిన కాంగ్రెస్ ప్రజలకు ఒరగబెట్టిందేమీ లేదని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల కల్లబొల్లి మాటలను నమ్మి మోసపోవద్దని ఆయన అన్నారు. బిఆర్ఎస్ పార్టీలో ఉన్న ప్రతి కార్యకర్త, నాయకుడు ఒక్కో సైనికుడిలా పార్టీని మూడవసారి గెలిపించేందుకు పనిచేయాలని అన్నారు. రాబోయే రోజుల్లో బిఆర్ఎస్‌ను మళ్లీ అధికారంలోకి తెచ్చే విధంగా శక్తివంచన లేకుండా కృషి చేయాలని అన్నారు. కాంగ్రెస్ వారు మాయ మాటలతో బిఆర్ఎంలో చిచ్చు పెట్టేందుకు ఎత్తులు వేస్తున్నారని, వారి ఎత్తులను చిత్తు చేసి, మూడవ సారి ముఖ్యమంత్రిగా కెసిఆర్‌ను గెలిపించేందుకు ముందుండి కృషి చేయాలని అనాఇ్నరు. కార్యక్రమంలో ఎంపిపి, జడ్పిటిసి, బిఆర్ఎస్ జిల్లా కో ఆర ఇడనేటర్, మండల పార్టీ అధ్యక్షుడు, వైస్ ఎంపిపి, పిఎసిఎస్, ఎఎంసి చైర్మన్‌లు, డైరెక్టర్లు, రైతు సమితి మండల కో ఆర్డినేటర్లు, జిల్లా డైరెక్టర్లు, ఎంపిటిసిలు, ఉప సర్పంచ్‌లు, మాజీ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, గ్రామ శాఖ అధ్యక్షులు, రైతు సమితి గ్రామ కో ఆర్డినేటర్లు, గ్రామ అనుబంధ సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.

## మాజీ గవర్నర్ విద్యాసాగర్‌రావును కలిసిన గడ్డం నాగరాజు

**మానకొండూర్, ప్రభాతవార్త :**

మహారాష్ట్ర మాజీ గవర్నర్ సిహెచ్.విధ్యాసాగర్‌రావును హైదరాబాద్‌లో జూబ్లీహిల్స్‌లో మంగళవారం మానకొండూర్ బీజేపీ నియోజకవర్గం ఇంచార్జ్ గడ్డం నాగరాజు మర్యాదపూ ర్వకంగా కలిసి శాలువా కప్పి ఘనంగా సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యమంలో చంద్రగిరి దేవానంద్, ఉమేష్, పిఆర్.రావు, గణపతి పాల్గొన్నారు.



## ఉత్తమ ఫలితాలు పొందడానికి ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి

జమ్మికుంట, ప్రభాత వార్త:



ఉత్తమ ఫలితాలు పొందడానికి ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా సెక్టరల్ అధికారి కర్ర అశోక్ రెడ్డి అన్నారు. జమ్మికుంట పట్టణంలోని స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో తొలిమెట్టు శిక్షణ కార్యక్రమం చివరి రోజు శిక్షణ కేంద్రానికి జిల్లా సెక్టరల్ అధికారి కర్ర అశోక్ రెడ్డి సందర్శించారు. వారు ఆంగ్ల భాష తొలిమెట్టు శిక్షణ శిబిరాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ.... ఆంగ్ల భాష కనీస సామర్థ్యాల సాధనలో భాగంగా ఆశించిన ఫలితాలను పొందడానికి ఈ విద్యా సంవత్సరం ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలలో తల్లిదండ్రులు, విద్యార్థుల కోరిక మేరకు దాదాపు అన్ని ఆంగ్ల మాధ్యమ పాఠశాలలుగా అయ్యాయి. కాబట్టి మన తరగతి బోధన తప్పకుండా ఆంగ్ల మాధ్యమంలోనే ఉండాలని సూచించారు. ఈ క్రమంలో విద్యార్థులు ఆంగ్లంలో తప్పులు రాయకుండా సూచించారు. ఈ క్రమంలో విద్యార్థులు ఆంగ్లంలో తప్పులు రాయకుండా అందంగా వ్రాత రాసే విధానాల పైన ముఖ్యంగా శ్రద్ధ వహించాలని వారికి ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని తెలిపారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి విడవు శ్రీనివాస్ మాట్లాడుతూ.... మండలంలో తొలిమెట్టు గత ఆరు రోజులుగా తెలుగు, గణితం, ఆంగ్ల భాషా శిక్షణ కార్యక్రమాలు మంగళవారంతో ముగిసినట్లు తెలిపారు. ఇకనుండి తొలిమెట్టు ద్వారా పొందిన శిక్షణ అంశాలను అన్నింటిని పాఠశాలలో విధిగా అమలు చేయాలని ముఖ్యంగా వర్క్ బుక్ లను మాడ్యులను చదివి వాటి ద్వారా ఉత్తమ ఫలితాలను సాధించాలన్నారు. మండల నోడల్ అధికారి వీర సమ్మయ్య మాట్లాడుతూ.... ఈ ఆరు రోజులు శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు అందరూ కూడా తమ బోధనా అనుభవాలను మరింత మెరుగుపరచుకుని బోధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు ఆకుల సదానందం, రిసోర్స్ పర్సన్స్ దేవేందర్, రాజిరెడ్డి, ఆంగ్ల భాషా బోధన ఉపాధ్యాయులు, సిఆర్‌పిలు సురేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ గద్దర్ మృతి మావోయిస్టు పార్టీకి తీరని లోటు..

మావోయిస్టు రాష్ట్ర అధికార ప్రతినిధి జగన్

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

మావోయిస్టు పార్టీ విప్లవ ఉద్యమంలో అర్ధశతాబ్దం పాటు అనగారిన ప్రజలను తన పాటలతో, ఆటలతో, బుర్రకథలతో ఉద్యమం వైపు నడిపించిన ప్రజా యుద్ధనౌక, గుమ్మడి విఠల్‌రావు (గద్దర్) మృతి చెందడన్న వార్తలు మీడియా ద్వారా పార్టీ దృష్టికి వచ్చిందని, ఆయన మృతి ఈ దేశానికి, ఈ రాష్ట్రానికి మావోయిస్టు ఉద్యమానికి ఎంతో తీరని లోటని, ఆయనకు, ఆయన కుటుంబ సభ్యులకు మావోయిస్టు పార్టీ తన ప్రకటనలో ప్రగాఢ సంతాపాన్ని తెలియజేసింది. నక్సల్బరి శ్రీకాకుళం భూస్వామ్య వ్యతిరేక పోరాటలలో గద్దర్ తన ఆట, పాటలు, బుర్రకథలతో ప్రజలను ఉద్యమం వైపు మళ్లించడంలో గద్దర్ పాత్ర మరలేనిదన్నారు. 1972 జననాట్యమండలి స్థాపనలో దానికి ఆది, పునాది గద్దర్ పాత్ర మహోన్నతమైనదని జగన్ తన ప్రకటనలో కొనియాడారు. 1972 నుండి 2012 వరకు మావోయిస్టు పార్టీ చేపట్టిన అనేక కార్యక్రమాలలో జననాట్యమండలి పక్షాన ప్రజలను ఉద్యమం వైపు మళ్లించి పార్టీని బలోపేతం చేసిన మహోన్నతమైన వ్యక్తి గద్దర్ అని జగన్ తన ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ప్రజాస్వామిక ఉద్యమాల్లో తొలినాళ్ల నుండి మలిదశ ఉద్యమం వరకు చురుకుగా, మలిదశ ఉద్యమంలో తెలంగాణ ప్రజాఫ్రంట్ అధ్యక్షుడిగా పనిచేసాడని జగన్ తన లేఖలో పేర్కొన్నారు. "దోపిడి పాలకులు ఎన్‌కౌంటర్‌లలో, బూటకపు ఎన్‌కౌంటర్‌లో మరణించిన విప్లవ కారుల శవాలను తమ కుంటుటాలకు చేరకుండా చేసిన సందర్భాలలో శవాల స్వాధీన ఉద్యమానికి నాయకత్వం గద్దర్ వహించాడని" జగన్ తన లేఖలో వివరించారు. 80వ దశకంలో నాలుగు సంవత్సరాలు దళం జీవితం కొనసాగించాడని, సాంస్కృతిరంగం యొక్క అవసరాన్ని పార్టీ గుర్తించి తనను బయటకు పంపి, జననాట్యమండలిని అభివృద్ధి చేసేందుకు పుంజుకున్నట్లు జగన్ తన లేఖలో వివరించారు. గద్దర్ ఆశయాలను కడదాకా కొనసాగిస్తామని మావోయిస్టు అధికార ప్రతినిధి జగన్ తన లేఖలో పేర్కొన్నారు.

## పోరాడి సాధించుకున్న 600ఎకరాల పోరంబోకు భూమి..

–ఆ భూములకు ప్రభుత్వం వెంటనే పట్టాలు ఇవ్వాలి

- జెండబ్ల్యూపి డివిజన్ కార్యదర్శి వెంకటేష్

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండలం కునారం గ్రామంలో 1200ఎకరాల పోరంబోకు భూములు ఉన్నాయని, దాదాపు 600ఎకరాల భూములను పేద, మధ్య తరగతి ప్రజలు చాలా కాలం నుండి దున్నుకుంటున్నారు. వాళ్ళు ఏళ్ల తరబడి సాగు చేస్తున్న భూములను వారికే దక్కాలని, మిగిలిన 600ఎకరాల వ్యవసాయ భూమిని ఆ ప్రాంత భూ స్వాములైన దండ నర్సింహరెడ్డి 200ఎకరాలు, గీట్ల రాజేందర్ రెడ్డి 60ఎకాలు, గీట్ల నిర్మల 60ఎకరాలు, గొర్ల సుదర్శన్ 30ఎకరాలు పోగా మిగిలిన భూములను పలుకుబడి ఉన్న పెద్దలు ఆక్రమించారని మావోయిస్టు పార్టీ జనగం, మెలుగు, వరంగల్, పెద్దపల్లి డివిజన్ కమిటీ (జెఎండబ్ల్యూపి) కార్యదర్శి కంకణాల రాజిరెడ్డి అలియాస్ వెంకటేష్ తన లేఖలో పేర్కొన్నారు. అక్రమంగా ఆక్రమం చుకున్న భూములలో ఎల్ రాజయ్యకు 30ఎకరాలు, శ్రీనివాస్‌కు 30ఎకరాలు దొంగ పట్టాలు సృష్టించి అమ్మినారని, ఆ భూముల కోసం ప్రజా సంఘాల నాయకత్వంలో ఆ ప్రాంత ప్రజలు పెద్ద ఎత్తున ధర్నాలు చేయగా, వారిపై అక్రమ కేసులు పెట్టారని వెంకటేష్ తన లేఖలో తెలిపారు. ఆ భూములను 200మందికి పట్టాలు ఇవ్వాలని, ప్రభుత్వం జీవో ఇవ్వడం జరిగిందని, ప్రతిపక్షపార్టీలు, బిఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి కలిసి మీ భూములు మీకే ఇప్పిస్తామని మధ్యపెట్టి ఇప్పుడు మోఖం చాటేసి, భూములను ఆక్రమించుకున్న భూస్వాముల పక్షానే ఉన్నారని జెఎండబ్ల్యూపి కార్యదర్శి వెంకటేష్ తన లేఖలో వివరించారు. భూములను ఆక్రమించిన భూ స్వాములు, పెత్తందారులు అట్టి భూములను సాగు చేయడం బంధు పెట్టాలని, లేనిచో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవల్సి వస్తుందని వెంకటేష్ తన లేఖలో మావోయిస్టు పార్టీ తరుపున హెచ్చరించారు. ఆ ప్రాంత ప్రజలు పోరాడి ఆక్రమించుకున్న భూములకు ప్రభుత్వం పట్టాలు ఇప్పిస్తామని, ఇచ్చిన హామీను నిలబెట్టుకోవాలని, అక్రమంగా పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని వెంకటేష్ తన లేఖలో డిమాండ్ చేశారు. పెద్దపల్లి మాజీ విలేకరి కట్ట నరేం ద్రచారి, కంది చొక్కారెడ్డి పెద్దపల్లి పట్టణంలో దాని చుట్టు పక్కల ఉన్న భూములను అధికార పార్టీ నాయకుల, అధికారుల అండదండలతో కొనుగోలు చేసినట్లు దొంగ పట్టాలు చేయించి ఆ ప్రాంత అమాయక ప్రజలకు అంటకడుతున్నాట్లు వెంకటేష్ తన లేఖలో పేర్కొన్నారు. ఒక ముస్లిం వ్యక్తి భూమిని కొనుగోలు చేసామని ఆ ప్రాంత ప్రజలను నమ్మించి లే అవుట్లు ప్లాట్లుగా పెట్టి, అమ్మడం జరిగిందని, తీర ఆ భూమిలో ప్లాట్లు కొన్న వ్యక్తులు ఇళ్లు కట్టుకుందామని వెళ్తే, అసలు పట్టాదారు వచ్చి ఆ భూములు మావేనని అనడంతో వాళ్లంతా నివ్వెరపోయినట్లు వెంకటేష్ తన లేఖలో తెలిపారు. అదే ప్రాంతంలోని బోంపల్లి, కాసులపల్లి, గౌరెడ్డిపేటలో ఉన్న దేవాదాయ భూములను సైతం దొంగపట్టాలు చేసుకుని అక్రమంగా ఆక్రమించి అమ్ముకుంటున్నారని, అంతేకాకుండా ఒకే ప్లాట్లును ఇద్దరికి లేదా ముగ్గురికి అమ్మి కొన్న వారిని మోసం చేస్తున్నారని, ప్రజలు కొనుగోలు చేసిన భూమికి తిరిగి డబ్బులు చెల్లించాలి, లేనిచో తీవ్ర పరిణామాలు ఉంటాయని మావోయిస్టు పార్టీ తరుపున వెంకటేష్ హెచ్చరించారు.

## కొండగట్టులో అవుట్ సోర్సింగ్ నియామకాలను రద్దు చేయాలని డిమాండ్

మల్యాల, ప్రభాత వార్త:

ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయంలో ఇటీవల ఔట్ సోర్సింగ్ నియమకాల్లో రాజకీయ ఒత్తిడి కి లొంగి వివిధ పోస్టులను భర్తీ చేయడానికి వెంటనే రద్దు చేయాలని మల్యాల మండల బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం బిజెపి నాయకులు కొండగట్టులోని ఆలయంలో సహాయ కార్యనిర్వహణ అధికారిని కలిసి ఫిర్యాదు చేశారు. ఔట్ సోర్సింగ్ నియామకాలలో భారీ ఎత్తున అవకతవకలు జరిగాయని వీటిని రద్దు చేసి స్థానికులకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా ఈవోకు అందజేసిన వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు నేరెళ్ళ శ్రావణ్, ప్రధాన కార్యదర్శి గాజుల మల్లేశం, బిజెవైఎం ప్రధాన కార్యదర్శి వినయ్, బస్వంత్ సందీప్, గవాస్కర్, రాజేశం, బండారి రాజు, చక్రం గౌడ్, నీలం రవి, బండారి రాజు, వేణు, వసంత్, గౌతం లు పాల్గొన్నారు.



# హుజూరాబాద్ వార్త

## బాధితుడి కుటుంబానికి రూ. 10వేల సహాయం అందజేత

మల్యాల, ప్రభాత వార్త:



మల్యాల మండలం మానాల గ్రామానికి చెందిన తరాల రాజ్ కుమార్ అనే యువకుడు బతుకుతెరువు కోసం గల్ఫ్ కు వెళ్ళగా ఇటీవల ఆకస్మాత్తుగా గుండెపోటు వచ్చి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న చొప్పదండి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మేడిపల్లి సత్యం మంగళవారం మండల గ్రామానికి వెళ్ళి అతని కుటుంబ సభ్యులను పరామర్శించారు. అంతేకాకుండా రూ. 10వేలను రాజ్ కుమార్ కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయాన్ని కూడా ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు లక్ష్మారెడ్డి, ఎడపల్లి రాజిరెడ్డి, ముత్యంపేట మాజీ సర్పంచ్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, యువజన కాంగ్రెస్ నాయకులు సతీష్ రెడ్డి, గంగాధర్, అంకం భాస్కర్, కట్కం వినయ్, జలంధర్, హుస్సేన్, రాకేష్, కిషన్ రెడ్డి పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థిని అభినందించిన గాయత్రి డిగ్రీ, పిజీ కళాశాల యాజమాన్యం

జమ్మికుంట, ప్రభాత వార్త:



రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఎస్ఐ ఫలితాలలో కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని గాయత్రి డిగ్రీ, పిజీ కళాశాల పూర్వ విద్యార్థిని మౌటం మానస ఎస్ఐ గా ఎంపికైందని కళాశాల కరస్పాండెంట్ ముష్క వీరరాజు తెలిపారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ ముష్క వీర రాజు మాట్లాడుతూ.... మా గాయత్రి డిగ్రీ కళాశాలలో 2019 - 22 విద్యా సంవత్సరంలో చదివినటువంటి ఓదెల మండలం శానగొండ గ్రామానికి చెందిన మౌటం మానస ఎంపిక కావడం సంతోషంగా ఉందని అన్నారు. మా కళాశాలలో చదివేటువంటి విద్యార్థిని, విద్యార్థులకు పోటీ పరీక్షల పైన ప్రత్యేక అవగాహన కల్పించడం ఈ అమ్మాయి జాబ్ సాధించడం దానికి నిదర్శనం అని కొనియాడారు. రానున్నరోజుల్లో మరికొన్ని ముఖ్యమైనటువంటి ప్రముఖమైనటువంటి కంపెనీలతో మాట్లాడి మా కళాశాలలో చదివే విద్యార్థిని, విద్యార్థులకు మంచి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం మౌటం మానస కి కరస్పాండెంట్ ముష్క వీర రాజు, ప్రిన్సిపాల్ సర్గన కుమార్ పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు హరీష్, అంజిబాబు, తహేరా బేగం, రమేష్, చంద్రయ్య, సాగర్, మధుకర్, భాస్కర్, కరుణ, ప్రశాంత్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో యాదవ గర్జన సభకు హాజరైన గుండేటి ఐలయ్య యాదవ్

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలం హరిపురం గ్రామానికి చెందిన యాదవ సంఘం రాష్ట్ర నాయకులు గుండేటి ఐలయ్య యాదవ్ హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు మేకల రాముల యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యాదవ గర్జన సభకు హాజరైన్నారు. ఈ సందర్భంగా గుండేటి ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ... కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, ఎస్ఎంటి రిజర్వేషన్ లు కేటాయించాలని, రెండో విడత గొర్ల పంపిణీ పూర్తిస్థాయిలో లబ్ధిదారులకు కేటాయించాలని, యాదవులకు అన్ని రంగాల్లో ప్రాధాన్యత కల్పించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వంశీ, మోహన్ యాదవ్, సతీష్ యాదవ్, కుమార్ యాదవ్, శ్రావణ్ యాదవ్, మల్లయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను పరిష్కరించాలి

**- రామగుండం అభ్యర్థిగా తనను ఆశీర్వదించండి - కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్**

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణిలో పని చేస్తున్న కార్మికులు ఎదుర్కొంటున్న మారుపేర్ల మార్పిడి, డిపెండెంట్ల వయోపరిమితి వంటి ప్రధాన సమస్యలను వెంటనే పరిష్కరించాలని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్‌రాజ్‌ఠాకూర్ డిమాండ్ చేశారు. సింగరేణి కార్మికుల ఆశీర్వాద యాత్రలో భాగంగా ఆయన సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 1, 3వ గనిలో కార్మికులను మంగళవారం కలిసి, వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరు వల్ల సింగరేణిలో ఎన్నో ప్రధాన సమస్యలు పరిష్కారం కాక కార్మికులు, వారి పిల్లలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. సిఎం కెసిఆర్ కార్మికులకు ఇచ్చిన మారు పేర్ల మార్పు, పిల్లల వయోపరిమితి పెంపు వంటి ఎన్నో సమస్యలు ఇంకా విజిలెన్స్ విభాగంలో ఉండి పరిష్కారానికి నోచుకోలేకపోతున్నాయని అన్నారు. ఇకనైనా ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం స్పందించి, కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. రానున్న ఎన్నికల్లో తనకు ఒక అవకాశం కల్పించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు కాల్వ లింగస్వామి, మహంకాళి స్వామి, ఎండి.ముస్తాఫా, చుక్కల శ్రీనివాస్, తాళ్లపల్లి యుగేంధర్, వీరబోయిన రవి యాదవ్, దూళికట్ట సతీష్, నజీమ్, సిరిశెట్టి సతీష్, ఉమ్మెత్తుల దేవేందర్ రెడ్డి, రాసమల్ల కిరణ్, శ్రీనివాస్, అక్షయ్, విజయ్, సోహెల్, గణపతితోపాటు తదితరులున్నారు.

# నారాయణను నేటి కార్మిక వర్గం ఆదర్శంగా తీసుకొని పోరాటాలకు సిద్ధం కండి

గోదావరిఖని, ప్రభాతవార్త.



కార్మిక పక్షపాతి నారాయణను నేటి కార్మిక వర్గం ఆదర్శంగా తీసుకొని పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం పిలుపునిచ్చారు. ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఎఐటియుసి రామగుండం నగర కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిలో కాంట్రాక్టు కార్మిక సంఘం ఎన్టీపీసీ కాంట్రాక్టు కార్మికుల ఆధ్వర్యంలో కార్మికుల సమక్షంలో ఎం.నారాయణ మూడవ వర్ధంతి సభను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, ఎఐటియుసి నగర ప్రధాన కార్యదర్శి శనిగరపు చంద్రశేఖర్ హాజరై నారాయణ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఆరు దశాబ్దాల ప్రజా జీవితంలో ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా అజాత శత్రువుగా తుది శ్వాస వరకు నమ్మిన సిద్ధాంతం జీవితాంతం ఆచరించిన పలు పెరగని పోరాట యోధుడు నారాయణ అని గుర్తు చేశారు. కార్యక్రమంలో నాయకులు అబ్దుల్ కరీం, శనిగరపు చంద్రశేఖర్, నల్వనర్, వైనాల రవి, బాపు ఐలయ్య, రెడపాక లక్ష్మణ్, మహాదేవుని శంకర్, శుక్రునాయక్, రాములు, బాణయ్య, మౌలానా, మల్లేష్, రాజు, బాలరాజు, హనుమంతు, రాజేశ్వరీ, నర్మదా, ఎల్లమ్మ, లక్ష్మి, విజయ, మల్లేష్, తులసి కనకరాజు, రాజమణి, నరేష్, రజిత, స్వప్న, సునీత, సుజిత్ తదితరులున్నారు.

# విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ పంపిణీ

**- బస్టాండ్ సమీపంలో నిత్యాన్నదానం**

గోదావరిఖని, ప్రభాతవార్త.



ఎల్కలపల్లి గేట్ హైస్కూల్‌లోని 200 మంది విద్యార్థులకు ఎన్ఐఆర్ బల్మూరి సు మన్ రావు, ఆర్ష ఫౌం డేషన్ నిర్వహకుల సహ కారంతో మంగళవారం స్కూల్ బ్యాగ్స్‌ను పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా పాలకుర్తి జడ్పిటిసి, బిఆర్ఎస్ నాయకురాలు కందుల సంధ్యారాణి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వారు బ్యాగ్స్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జడ్పిటిసి కందుల సంధ్యారాణి మాట్లాడుతూ సమాజానికి తనవంతు సహాయం చేయాలన్న ఆలోచన ఎన్ఐఆర్ బల్మూరి సుమన్ రావుకు రావడం అభినందనీయమని అన్నారు. బల్మూరి సుమన్ రావు చేస్తున్న సేవకు తోడుగా ఆర్ష ఫౌండేషన్ సభ్యులు బూడిద హర్ష సైతం అండగా నిలుస్తుండటం శుభ పరిణామని అన్నారు. అనంతరం ఎన్ఆర్ఐ సుమన్ రావును, ఆర్ష ఫౌండేషన్ నిర్వహకుడు బూడిద హర్షను ఘనంగా సన్మానించారు. అదేవిధంగా ఆర్ష ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదానంలో భాగంగా గోదావరిఖని బస్టాండ్ వద్ద ఆర్ష ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్ఆర్ఐ సుమన్ అన్నదానం నిర్వహించారు. వేర్వేరుగా జరిగిన ఈ కార్యక్రమాల్లో జితేందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఏకాంబరం, ఉపాధ్యాయులు నిర్మల, విజయలక్ష్మి, భవానీ, శోభారాణి, రామకిషన్, జలీల్, రాయమల్లు, వెంకటేష్ తదితరులున్నారు.

# స్వాతంత్ర దినోత్సవ వేడుకలపై ఏర్పాట్లపై సమీక్ష

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 1 ఆధ్వర్యంలో నిర్వహించే 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలపై అన్ని విభా గాల ఉన్నతాధికారులతో జిఎం చింతల శ్రీనివాస్ జిఎం కార్యాల యంలోని సమావేశ మందిరంలో మంగళవారం సమీక్ష నిర్వహిం చారు. జిఎం కార్యాలయంలో పెద్ద ఎత్తున జెండా ఆవిష్కరణ కార్యక్రమం, పలు సాంస్కృతిక కార్యక్రమాలు, ఉత్తమ ఉద్యోగులకు సన్మాన కార్యక్రమాలు నిర్వహించేందుకు చేపట్టాల్సిన ఏర్పాట్లపై జిఎం అధికారులతో చర్చించారు. ఎవరికి కేటాయించిన పనులు వారు త్వరితగతిన పూర్తి చేయాలని జిఎం ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో ఎస్ఓటూజిఎం రాంమోహన్, డిజిఎం పర్సనల్ సిహెచ్.లక్ష్మినారాయణ, ఎజిఎం సివిల్ నవీన్, ఎజిఎం ఐఈడి ఆంజనేయులు, డిజిఎం ఏరియా వర్క్‌షాప్ మదన్ మోహన్, డిజిఎం టిటిసి వెంకట రమణ, ఎన్విరాన్‌మెంట్ అధికారి ఆంజనేయ ప్రసాద్, ఫారెస్ట్ అధికారి అభిలాష్, పర్చేస్ అధికారి శ్రీనివాస్, సీనియర్ పివో బంగారు సారంగపాణి, శ్రావణ్ కుమార్, అకౌంట్స్ అధికారి శ్రీహర్ష తదితరులున్నారు.

# జిల్లాలో వ్యవసాయ కమతాల గణన పకడ్బందీగా చేపట్టాలి

నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :

జిల్లాలో వ్యవసాయ కమతాల గణన పకడ్బందీగా చేపట్టాలని అర్థగణాంక శాఖ జేడీ రవీంద్ర రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో జిల్లా గణాంక, వ్యవసాయ శాఖల సంయుక్తంగా నిర్వహించిన అవగాహన సదస్సులో జె.డి రవీంధర్, జిల్లా వ్యవసాయ అధికారి, సిపిఓ మల్లికార్జున్, అంజిప్రసాద్‌తో కలిసి పాల్గొని మాట్లాడారు. రైతుల జీవన స్థితిగతులు, కమతాల సమగ్ర స్వభావాన్ని తేల్చే ఈ గణనకు ఎంతో ప్రాధాన్యం ఉందన్నారు.




# మొబైల్ ఫోన్‌ను సిఇఐఆర్ ద్వారా తిరిగి పొందండి

**- గోదావరిఖని టూటౌన్ సిఐ సూరం వేణుగోపాల్**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



పోగొట్టుకున్న, దొంగిలించబడ్డ మొబైల్ ఫోన్‌ను సిఇఐఆర్ పోర్టల్ ద్వారా తిరిగి పొందవచ్చని గోదావరిఖని టూటౌన్ సిఐ సూరం వేణుగోపాల్ తెలిపారు. యైటింక్లయిన్‌కాలనీకి చెందిన లక్షట్టి ప్రకాష్ తన మొబైల్ ఫోన్‌ను స్థానిక ఎఐటియుసి కార్యాలయం సమీపంలో పోగొట్టుకోగా, విషయాన్ని గోదావరిఖని టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసు సిబ్బంది సిఇఐఆర్ పోర్టల్‌లో వివరాలు నమోదు చేసి ఫోన్‌ను గుర్తించారు. ఈ మేరకు బాధితునికి మంగళవారం టూటౌన్ సిఐ సూరం వేణుగోపాల్ అందజేశారు. పోగొట్టుకు ఫోన్ విలువ 18వేల రూపాయలుంటుందని, తిరిగి అప్పగించినందుకు ఈ సందర్భంగా బాధితుడు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. ఎవరైనా తమ సెల్‌ఫోన్ పోగొట్టుకున్న, దొంగిలించబడ్డ వివరాలను సిఇఐఆర్ పోర్టల్‌లో నమోదు చేస్తే ఫోన్‌ను తిరిగి పొందే అవకాశం ఉంటుందని, దీన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# కార్పొరేషన్ ప్రత్యేక కౌంటర్ సమర్పించేందుకు వెసులు బాటు

గోదావరిఖని, ప్రభాతవార్త.



గృహలక్ష్మి పథకానికి దరఖాస్తు చేసుకోవాలని ఆసక్తి ఉన వారు రామగుండం తహవీల్దార్ సూచనల ప్రకారం కులం, నివాసం ధ్రువీకరణ పత్రాలు ప్రస్తుతం లేకున్నప్పటికీ ఆధార్ కార్డు, ఆహార భద్రత కార్డు జత పరిచి దరఖాస్తును గడువు తేదీ ముగిసే లోగా రామగుండం కార్పొరేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్‌లో అందజేయవచ్చని నగర కమీషనర్ సుచరణ్ ఒక ప్రకటనలో తెలిపారు. అయితే ఎంక్వైరీ సమయంలో కులం, నివాస కులం, నివాస ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరిగా అందజేయాలన్నారు.

# గనులపై గద్దర్‌కు ఘన నివాళులు

గోదావరిఖని, ప్రభాతవార్త.



జన నాట్య మండలి వ్యవస్థాపకులు, విప్లవ కవి, రచయిత, అమర ప్రజా గాయకుడు, ప్రజా యుద్ధనౌక గద్దర్ మృతికి సంతాప సూచకంగా సింగరేణి ఆర్జీ 1 ఏరియాలోని అన్ని గనులు, డిపార్ట్‌మెంట్‌లు, ఓసిపి 5లో సింరగేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఆర్జీ 1 బ్రాంచి ఆధ్వర్యంలో మంగళవారం గద్దర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి, పుష్పాలతో కార్మికులు, ఉద్యోగులు, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. అనంతరం ఎఐటియుసి ఆర్జీ 1 బ్రాంచి కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్, బ్రాంచి కన్వీనర్ ఆరెల్లి పోశం, సిపిఐ సీనియర్ నాయకులు కె.స్వామిలు గద్దర అలుపెరగని పోరాట యోధుడని, జీవితాంతం పీడిత జన సమానత్వమే ధ్యేయంగా తన జీవితాన్ని అర్పించిన వీరుడు విప్లవకారుడని అన్నారు. కార్యక్రమంలో నాయకులు రంగు శ్రీనివాస్, మాదన మహేష్, కన్నం లక్ష్మినారాయణ, ఇనుముల రాజమౌళి, ఎస్.వెంకట్ రెడ్డి, గండి ప్రసాద్, బోగ సతీష్ బాబు, మానాల శ్రీనివాస్, పర్లపల్లి రామస్వామి, పి.నాగేంద్ర కుమార్, గుర్రం ప్రభుదాస్, మోదుగుల సంపత్, బలుసు రవి తదితరులున్నారు.

# కూలీలను కలిసిన కాంగ్రెస్ నాయకురాలు

గోదావరిఖని, ప్రభాతవార్త.

మహిళా రైతులను, రైతు కూలీలను కలిసిన కాంగ్రెస్ నాయకురాలు మనాలీ రాజ్‌ఠాకూర్ మంగళవారం కలిశారు. వారిని ఆప్యాయంగా పలకరిస్తూ, సమస్యలను ఈ సందర్భంగా అడిగి తెలుసుకున్నారు. రైతులు రాజ్యాం రావాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, రైతు డిక్లరేషన్‌పై వివరించారు. ఎప్పుడూ అండగా నిలిచే కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ఈ సారి రామగుండం నుంచి గెలిపించాలని ఈ సందర్భంగా ఆమె వారిని కోరారు. ఆమె వెంట పలువురు కాంగ్రెస్ నాయకులున్నారు.

# చొప్పదండిలో ఎగిరేది గులాబీ జెండానే...

**- ఎమ్మెల్యే సుంకె రవిశంకర్**

గంగాధర ప్రభాతవార్త:



ఎన్నికలు ఏవైనా గెలుపు గులాబీ దండుదేనని, రాష్ట్రంలో ముచ్చటగా మూడోసారి అధికారం బిఆర్ఎస్ పార్టీదేనని దీనికోసం ప్రతి కార్యకర్త శ్రమించలంటూ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. సాధారణ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదేశాల మేరకు చొప్పదండి నియోజక వర్గంలోని ఆరు మండలాల బిఆర్ఎస్ ముఖ్య నాయకులతో గంగాధర మండలం బూర్గుపల్లిలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సాధారణ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో సమరానికి సంసిద్ధం కావాలని రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు వచ్చిన టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు సిద్దంగా ఉన్నారని విజయఢంకా మోగించడం ఖాయమన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విదంగా సంక్షేమ పథకాలు అందాయని, రాష్ట్రంలోని ప్రజలు మళ్లీ టిఆర్ఎస్‌ను ఆశీర్వదిస్తారని అన్నారు. నియోజకవర్గంలో బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించాలని అన్నారు. ప్రతి గడప గడపకు తిరిగి బిఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు వివరించాలని అన్నారు. బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు గ్రామాలలో ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు. అందరూ కూడా పార్టీ కోసం పనిచేయాలని అన్నారు. ఈ సమావేశానికి నియోజకవర్గంలోని ఆరు మండలాల నుంచి పార్టీ శ్రేణులు అధికసంఖ్యలో హాజరు కావడంతో పండగ వాతావరణం ఆవిష్కృతమైంది.

## ఎస్సైగా ఎంపికైన ఏముండ్ల సమతకు ఘన సన్మానం

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణానికి చెందిన ఏముండ్ల సమత ఎంపిక కావడంతో కురుమ యువజన సంఘం పట్టణ అధ్యక్షులు జిట్ట కుమార్ ఉపాధ్యాక్షులు నిట్టు మునేష్ ఆద్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఎముండ్ల సమత నేటి యువతరానికి ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. ఈ సందర్భంగా ఆమేకు శాలువా కప్పి పుష్పగుచ్చం అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కెవైసిఎస్ మండల అద్యక్షులు బైరి కనుకయ్య, మండల కార్యదర్శి నిట్టు శ్రీనివాస్, కోశాధికారి పెద్ది సంపత్, నాయకులు పెద్ది శ్రీనివాస్, జాతరగొండ సతీష్, ఏముండ్ల అనిల్, జాతరగొండ రాజశేఖర్, బండారి అనిల్, దాసరిగొండ రవి, బైరకుమార్, గుంటి రాజు, తదితరులు పాల్గోన్నారు.

## ఉపాధ్యాయులకు శిక్షణతో విద్యార్థులకు నాణ్యమైనా విద్య బోధన

కోనరావుపేట, ప్రభాతవార్త



ఉపాధ్యాయులకు శిక్షణతో విద్యార్థులకు మరింతా నాణ్యమైనా విద్యా బోధన అందించేందుకు సాధ్యమవుతుందని మండల విద్యాధికారి దూస రఘుపతి పేర్కొన్నారు. మంగళ వారం కోనరావుపేట మండలం లోని మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులకు 5 రోజుల పాటు నిర్వహించిన శిక్షణ ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మండలంలోని అన్ని ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులకు మౌలిక బాషా గణిత సామర్థ్యాల పై శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ శిక్షణతో ఉపాధ్యాయులు పాఠశాలలో అద్భుతమైనా ప్రతిభను విద్యార్థులకు కల్పించి, వారికి ఉన్నతికి దోహదపడుతుందన్నారు. తద్వార విద్యార్థుల్లో బాష గణిత సామర్థ్యాల సాధనలో వృద్ధి సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ ఆఫీసర్ లోకిని శారద, కాంప్లెక్స్ హెచ్ఎంలు స్వప్న, పద్మ, మండల రిసోర్స్ పర్సన్‌లు నూగురి దేవేందర్, జక్కని నవీన్, గొంటి రవీందర్‌లు పాల్గొన్నారు.

## సింగరేణి పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం

గోదావరిఖని, ప్రభాతవార్త.

బిఎంఎస్ అనుబంధ సింగరేణి పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏరియా సర్వసభ్య సమావేశం మంగళవారం గోదావరిఖని మార్కండేయకాలనీలోని విశ్వహిందూ పరిషత్ భవన్‌లో మంగళవారం నిర్వహించారు. అధ్యక్షులు బూర్ల లక్ష్మినారాయణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా ప్రధాన కార్యదర్శి మండా రమాకాంత్ పాల్గొన్నారు. పదవీ విరమణ పొందిన కార్మికులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పులి రాజారెడ్డి మాట్లాడుతూ ఈ నెల 4న కోల్‌కత్తాలో జరిగిన సిపిఆర్ఎంఎస్ బోర్డు సమావేశంలో సింగరేణిలో పదవీ విరమణ పొందిన కార్మికుల విషయం చర్చించి, పెండింగ్‌లో ఉన్న బిల్స్, నాణ్యత కలిగిన మందులు అందుబాటులోకి తెచ్చే విధంగా కృషి చేస్తామని తెలిపారు. నాయకులు విజయగిరి వెంకటేశ్వర్లు, పిన్నింటి శ్రీనివాస్ రెడ్డి, భూసారపు ల్లెయ్య, వేముల చంద్రమౌళి, వెంకట స్వామి, వేపూరి రాములు గౌడ్‌తోపాటు తదితరులున్నారు.

## నీరు నిలువకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

చొప్పదండి ప్రభాతవార్త:



ఇంటి పరిసరా ప్రాంతాల్లో వర్షాకాలంలో నీటి నిలువలు ఉండకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా మున్సిపల్ కౌన్సిల్ ఫోరం చైర్మెన్ వడ్లూరి గంగరాజు, మున్సిపల్ కమీషనర్ పి. శాంతికుమార్ అన్నారు. ఈ మేరకు ఆరవ వార్డులో డ్రైడే నిర్వహించగా ఆయన పాల్గోని ప్రజలకు అవగాహన కల్పించారు. నీటి నిలువ ఉంటేఅనారోగ్య సమస్యలు ఉత్పన్నం అవుతాయనిఅన్నారు. వార్డులోని ప్రజలు తప్పకుండా ప్రతిమంగళవారం శుక్రవారం డ్రైడే పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ బి. ప్రశాంత్‌కుమార్, సానిటరీ ఇన్‌స్పెక్టర్ అంజయ్య, వార్డు ఇంచార్జీ మల్లారపు శ్రీనివాస్, నాయకులు దుబ్బాసిలక్ష్మణ్, వడ్లూరివెంకటస్వామి, వడ్లూరి జానీ, ఆశ వర్కర్లు, మున్సిపల్ సిబ్బందిపాల్గోన్నారు.

## అంగన్‌వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవం

చొప్పదండి ప్రభాతవార్త:



పట్టణంలోనిఅంగన్‌వాడీ కేంద్రంలో చొప్పదండి లయన్స్ క్లబ్ ఆద్వర్యంలో తల్లిపాల వారోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలకు పోషక పదార్థాలు కలిగిన బాదం, బ్రెడ్డు ప్యాకెట్లను పంపిణి చేశారు. పుట్టిన పసిబిడ్డకు తప్పకుండా పాలు పట్టించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్‌అద్యక్షులు మహేశుని మల్లేశం, కార్యదర్శి దూస రాము, కోశాధికారి రాజేష్‌పవర్, జిల్లా కో ఆర్డినేటర్ కొల్లూరి జితేందర్, అంగన్‌వాడి ఉపాధ్యాయిని మల్లీశ్వరి, ఆయా విమల, పలువురు గర్భిణీస్త్రీలు తదితరులు పాల్గోన్నారు.

## గృహలక్ష్మి గడువు పొడగించాలి

చొప్పదండి ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం స్వంత స్థలంకలిగిన నిరుపేదలకు గృహలక్ష్మి పథకం గడువును పొడగించాలని బిజేపి జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేవలం ఈనెల 8 నుండి 10 వరకే మూడు రోజుల గడువు విదించడంవల్ల లబ్దిదారులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటారని అన్నారు. వైన్స్ టెండర్‌లకు 15 రోజులుగడువు ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వంగృహలక్ష్మి పథకం దరఖాస్తులకు 15 రోజుల పైబడి గడువు విదించాలని కోరారు.

## గద్దర్‌కు అబ్బాపూర్ కళాకారుల నివాళి

ఎలిగేడు, ప్రభాతవార్త :



ప్రజా యుద్ధనౌక గద్దర్ మృతి పట్ల తెలంగాణ సాంస్కృతిక కాళాకరుల సంక్షేమ సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు పబ్బాల శంకర్, జూలపల్లి మండలాధ్యక్షుడు జంగం సతీష్‌ల ఆధ్వర్యంలో కళాకారులతో కలిసి గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గద్దర్‌తో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో తుంటి తిరుపతి, కనకయ్య, రమేష్, ఆవుల మల్లేశం, పరశురాం, శంకర్, అశోక్, ఐలయ్యలతో పాటు కళాకారులు పాల్గొన్నారు.

## చొప్పదండి వార్త



## నవోదయ విద్యార్థుల ప్రతిభ

చొప్పదండి ప్రభాతవార్త:



జవహర్ నవోదయ విద్యాలయంలోని విద్యార్థులు ఈనెల 6న కరీంనగర్‌లో నిర్వహించిన 508 రైల్వేస్టేషన్‌ల అభివృద్ధి శంకుస్థాపన కార్యక్రమాల సందర్బంగా ఇండియన్ రైల్వే సికింద్రాబాద్ డివిజన్ ఆద్వర్యంలో అమృత్ భారత్ స్టేషన్ స్కీం ప్రోగ్రామ్‌లో బాగంగా రైల్వేల మంచి అలవాట్లు, అభివృద్ది ఇతివృత్తంపై చిత్రలేకన పోటీలను నిర్వహించగా, నవోదయ విద్యార్థులు యాబై మంది పాల్గోన్నారని ప్రిన్సిపాల్ మంగతాయరు తెలిపారు. కె. శివాజి రాజా 10వ తరగతి విద్యార్థికి మొదటి బహుమతి రెవంత్ విద్యార్థికి 2వ బహుమతి, బి.ధీరజ్‌కు 3వ బహుమతి లభించగా కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్‌కుమార్ బహుమతులను అందజేశారు. ఈ సందర్బంగా ప్రిన్సిపాల్‌మంగతాయరు ఉపాధ్యాయ సిబ్బంది వారికిశిక్షణ ఇచ్చిన ఆర్ట్ టీచర్ లోక నాగేశ్వర్‌రావులను అభినందించారు.

## గృహలక్ష్మికి దరఖాస్తుల ఆహ్వానం

చొప్పదండి ప్రభాతవార్త:

చొప్పదండి పురపాలక సంఘం పరిధిలో ఖాళీ స్థలం కలిగి ఇండ్లు లేని వారికి ఇండ్ల నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం గృహలక్ష్మి పథ కంద్వారా దరఖాస్తులను అహ్వాని స్తుందని మున్సిపల్ కమీషనర్ శాంతికుమార్ తెలిపారు. ఈ నెల 8 నుండి 10 వరకు సాయంత్రం 5 గంటలలోగా మున్సిపల్ కార్యాలయం పనివేళల్లో దరఖాస్తులను సమర్పించాలని కోరారు. మొదటి రోజు కొందరూ లబ్దిదారులు దరఖాస్తు చేసుకోగా, వాటిని స్వీకరించారు.

## ఎస్సైగా ఎంపికైన వారికి ఘనంగా సన్మానం

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోనిగుమ్లాపూర్ గ్రామానికి చెందిన పోరండ్ల అనిల్ కుమార్, బత్తుల అభిలాష్‌లు ఎస్సై ఉద్యోగానికి ఎంపిక కావడంతో గ్రామ యువజన సంఘాల ఆద్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా ఎంపిటిసి బత్తుల లక్ష్మినారాయణ మాట్లాడుతూ నేటి యువకులు కష్టపడి పట్టుదలతో క్రమశిక్షణతో రాణించి ఉద్యోగాలను సంపాదించుకోవాలని సూచించారు. నేటితరానికి ఈ ఇద్దరు యువకులు అదర్శంగా నిలుస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో విలాసాగరం అంజయ్య, బద్దెనపల్లి రాజేందర్, గద్దె తిరుమల్, శంకరయ్య, మదిర రాజమౌళి, ముద్దం కుమార్, కొలపూరి కార్తిక్, బత్తుల నర్సింగం, చిర్రమల్లేశం, బత్తుల చంద్రనారాయణ, కర్ర కాంతం, సంజయ్‌కుమార్, రామడుగు ప్రశాంత్, అనిల్, సత్యం, గణేష్, మునిచందర్, సాయిక్రిష్ణ, తదితరులు పాల్గోన్నారు.

## అభివృద్ధి పనులను సత్వరం చేపట్టాలి

**- ఎంపిపి చిలుక రవీందర్**

చొప్పదండి ప్రభాతవార్త:



అభివృద్ధి పనులను సత్వరమే చేపట్టాలని ఎంపిపి చిలుక రవీందర్ సూచించారు. ఈ మేరకు మండల పరిషత్ కార్యాలయంలో 15వ ఆర్థిక సంఘం నిధులపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. చాలావరకు పనులు అసంపూర్తిగా ఉన్నాయని వాటిని తక్షణమే చెపట్టాలని ఎంపిటిసిలకు పంచాయితీ రాజ్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ స్వరూప, మండలపరిషత్ ఉపాధ్యాక్షురాలు మునిగాల విజయలక్ష్మి, ఎంపిటిసిల ఫోరం మండల కన్వీనర్ సింగిరెడ్డి క్రిష్ణారెడ్డి, మండల పంచాయితీరాజ్ అధికారి విజయసారథి, చాకుంట ఎంపిటిసి గోపు మంగమ్మ నరేందర్‌రెడ్డి, కాట్నపల్లి ఎంపిటిసి కట్టెకోల తార లక్ష్మణ్, తదితరులు పాల్గోన్నారు.

# కార్మికుల బకాయిలు చెల్లించాలని బీజేపి ఆధ్వర్యంలో ధర్నా

కాగజ్‌నగర్ టౌన్, ప్రభాతవార్త :

కాగజ్‌నగర్ పట్టణంలోని సిర్పూర్ పేపర్ మిల్లును జేకే పేపర్ మిల్లు యాజమాన్యం స్వాధీన పర్చుకుని సంవత్సరాలు గడుస్తున్న కాంట్రాక్టు కార్మికుల వేతన బకాయిలను ఇప్పటికి చెల్లించడం లేదని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం జేకే పేపర్ మిల్లు స్టాప్‌గేట్ ఎదుట ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు దీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా భాజపా జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి శ్రీనివాస్ మాట్లా డుతూ జేకే పేపర్ మిల్లు యాజమాన్యం చేస్తున్న మొండి వైఖరి వీడాలని,గతంలో పనిచేసిన 250 మంది పర్మినెంట్ కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని 1500 మంది కాంట్రాక్టు కార్మికులను విధుల్లోకి తీసుకొని వారికి రావల్సిన బకాయిలను యాజమాన్యం వెంటనే చెల్లించాలని భాజపా తరపున డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాలొన్న భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాల్వాయి హరీష్‌బాబు మాట్లాడుతూ పర్మినెంట్ కార్మికులను వెంటనే విధుల్లోకి యాజమాన్యం తీసుకోవాలని కాంట్రాక్టు కార్మికులకు రావల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని కార్మికుల



పక్షాన రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరిని ప్రదర్శిస్తున్నదని ఈ సందర్భంగా అన్నారు. ఈ దీక్షలోబీజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి ధోని శ్రీశైలం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అజ్మీర ఆత్మారాం నాయక్, బీఎంఎస్ నాయకులు కల్లోల భట్టాచార్య, అసెంబ్లీ కన్వీనర్ బీరభద్రచారి, పట్టణ అధ్యక్షుడు సిందం శ్రీనివాస్, బీజేపి నాయకులు, మాజీ కౌన్సిలర్లు, కార్యకర్తలు, కార్మికల కుటుంబాలకు చెందిని మహిళలు సైతం ఈ దీక్షలో పాల్గొన్నారు.

# ప్రజా గాయకుడు మరణం సమాజానికి తీరని లోడు

ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :

ప్రజా గాయకుడు కామ్రేడ్ గద్దర్ మరణం సమాజానికి తీరని లోడు అని వివిధ సంఘాల నాయకులు పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో డీవైఎఫ్ఐ కేవిపిఎస్ సంఘాల ఆధ్వర్యంలో ప్రజా గాయకుడికి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి యువతరానికి గద్దర్ ఒక ఆదర్శమని ఆయన ప్రజా గొంతుకై ఎన్నెన్నో పాటలు పాడి ప్రజలను సంఘటితం చేసి అనేక పోరాటాలలో పాల్గొని ప్రజల్లో విప్లవ చైతన్యం తెచ్చిన మహావీరుడని కొనియాడారు. పొడుస్తున్న పొద్దు అస్తమించడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. వారి ఆశయాలను నేటి యువత



కొనసాగించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గొడిసిఎల కార్తిక్, కేవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్, డీవైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి గేడం టికనంద్, జిల్లా ఉపాధ్యాక్షుడు దుర్గం నిఖిల్, కిరణ్ పాల్గొన్నారు.

# అన్నదాన సత్రం సేవలో పాల్గొన్న రాజస్థాన్ మహిళలు

కాగజ్‌నగర్ టౌన్, ప్రభాతవార్త :



కాగజ్‌నగర్ పట్టణంలోని బస్టాండ్ ఎదురుగా కోనేరు ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వ హిస్తున్న అన్నదాన సత్రంలో రాజస్థాన్ మహిళా మండలి సభ్యులు మంగళవారం సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యాన్నదాన సత్రంలో ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమం ఎంతో మహోత్తరమైన కార్యక్రమని శ్రావణమాసం చివరి సోమవారం సందర్భంగా కమిటి సభ్యుల నిర్ణయం మేరకు ఒక్కరోజు భోజనం ఖర్చులు చెల్లిస్తూ అన్నదాన సత్రంలో కమిటి, మహిళల ఆధ్వర్యంలో వడ్డన చేయాలనే ఉద్దేశ్యంతో ఒక్కరోజు అన్నదానాన్ని నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజస్థాన్ మహిళా మండలి సభ్యులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

కాగజ్‌నగర్, ప్రభాతవార్త :



పట్టణంలోని పెట్రోల్‌పంప్ ఏరియాలో గల ప్రజాలైఫ్ కేర్ ఆసుపత్రిలో ప్రజాబంధు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే కంటి వైద్య శిబిరంలో 24 మందికి పరీక్షలు నిర్వహించగా వీరిలో 14 మందికి ఆపరేషన్ ఆవసరమని వారికి విడతల వారిగా ఆపరేషన్‌లను నిర్వహిస్తామని అన్నారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షుడు హరీష్‌బాబు మాట్లడుతూ మంగళవారం నిర్వహించే వైద్య శిబిరంలో కంటి శుక్లాలు ఉన్న వారు, కంటి చూపు మందకించిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

# కొనసాగుతున్న మద్యం టెండర్లు

ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :



జిల్లాలోని 32 మద్యం షాపులకు గాను టెండర్ ప్రక్రియ కొనసాగుతున్నది. ఈనెల 4వ తదేఈ నుండి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ప్రారంభం కాగా 8వ తేదీ వరకు మొత్తం 5 దరఖాస్తులు వచ్చినట్లు జిల్లా ఎక్సైజ్ అధికారి జ్యోతి కిరణ్ మంగళవారం ప్రకటనలో తెలిపారు. లారీ పద్దతిలో షాపులు కేటాయించనున్న నేపథ్యంలో పెద్ద మొత్తంలో దరఖాస్తులు వస్తాయని ఆశిస్తున్నట్లు సీఐ మోసీన్ అలీ తెలిపారు. పట్టణంలోని రైస్ మిల్లర్లు, వర్తక, వాణిజ్య సంఘం, రియల్ ఎస్టేటన వ్యాపారులతో సమావేశం సమావేశం ఏర్పాటు చేసి టెండర్ ప్రక్రియ విధి విధానాలను వివరించినట్లు తెలిపారు. టెండర్‌లో పాల్గొనడానికి ఉత్సాహవంతులు సకాలంలో దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. మంగళవారం వరకు మద్యం దుకాణాలకు వచ్చిన అప్లికేషన్‌లను పరిశీలిస్తే , ఆసిఫాబాద్ డివిజన్ పరిధిలో 3, కాగజ్‌నగర్ డివిజన్ పరిధిలో 2 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు.

## ఆపదలో ఉన్న కార్యకర్తలకు అందుబాటులో ఉంటా

రామన్నపేట, ఆగస్టు8 ప్రభాతవార్త

ఆపదలో ఉన్న పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని నకిరెకల్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ దైద రవీందర్ స్పష్టం చేశారు. మండలంలోని దుబ్బాక గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ అద్యక్షులు కోయగూర శ్రీనివాస్ ఇటీవల జరిఇనరోడ్డు ప్రమాదంలో గాయపడటంతో మంగళవారం రవీందర్ శ్రీనివాస్‌ను పరామర్శించి ఆర్దిక సహాయం అందించారు. ఈ సంద్భంగా ఆయన అధైర్యపడవద్దని తానున్నానంటూ భరోసాన్ని కల్పించారు. ఆయన వెంట మాజీ సింగిల్విండో చైర్మన్ గార్లపాటి రవీందర్‌రెడ్డి, నాయకులు మిర్యాల మల్లేష్, గుండాల సతీష్, గట్టు బాలు, కోయగూర ఆంజనేయులు, పుట్టల స్వామి, ముల్యం మహేష్, ప్రసాద్ శ్రవణ్ పాల్గొన్నారు.

# వేములవాడ వార్త

## మంత్రి కేటిఆర్‌కు రాజన్న ఆలయ ఉద్యోగుల సంఘం నాయకుల ఘన సన్మానం

వేములవాడటౌన్, ప్రభాతవార్త :



రాజన్న ఆలయంలో పలు అభివృద్ధి పనుల ప్రారంభానికి విచ్చేసిన మంత్రి కేటిఆర్‌కు ఆలయ ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షుడు సిరిగిరి శ్రీరాములు, టీఎన్జీవో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉపాధ్యాయుల చంద్ర శేఖర్, ఎడ్ల శివ తదితరులు శాలువాతో సత్కరించారు.

## కేటిఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించిన గోలి మోహన్

వేములవాడటౌన్, ప్రభాతవార్త :



వేములవాడ పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవానికి విచ్చేసిన మంత్రి కేటిఆర్‌ను వేములవాడ బిఆర్ఎస్ నాయులు గోలి మోహన్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

## దూర విద్యావిధానంలో సార్వత్రిక విద్య...

వేములవాడటౌన్, ప్రభాతవార్త :



తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ(టాస్) ద్వారా ఓపెన్ స్కూల్ విధానంలో పదవ తరగతి, ఇంటర్ మీడియెట్ ప్రవేశాలు ప్రారంభం అయ్యాయి. ఈ సందర్భంగా 2023-2024 విద్యాసంవత్సరానికి గాను ప్రవేశాలకు సంబంధంచిన పోస్టర్, కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి మాట్లాడుతూ బడి బయట ఉన్న అర్హులు, వివిధ శాఖలలో ఉన్న కిందిస్థాయి ఉద్యోగులు, అర్హతగలిగిన వారందరూ వినియోగించుకోవాలన్నారు. జిల్లాలో వేములవాడ, బాల్‌రాజుపల్లి, కొదురుపాక, ఎల్లారెడ్డిపేట, స్టడీ సెంటర్‌లో ప్రవేశాలు పొందవచ్చని తెలిపారు. ఈ నెల 10వ తేదీ వరకు ఎలాంటి అపరాద రుసుము లేకుండా ఆ తర్వాత ఫైన్‌తో ఈ నెల 31వ తేదీ వరకు ప్రవేశాలు పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ చలువాజీ నాగేశ్వర్‌రావు, జిల్లా పరీక్షల కార్యదర్శి ఆజీమ్, కార్యాలయం కోఆర్డినేటర్ శైలజ పాల్గొన్నారు.

# మహాలక్ష్మి దేవాలయంలో అమ్మవారి చీరల వేలం

## - వేలం ద్వార రూ.58,370 ఆదాయం

మంథని - ప్రభాతవార్త

మంథని పట్టణంలోని మహిమాన్వితమైన శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవాలయంలో అమ్మవారికి భక్తులు సమర్పించిన (సారె) చీరలనలు తిరిగి భక్తులు పొందటం కోసం ఆలయ ఆవరణంలో మంగళవారం వేలం విక్రయాలు నిర్వహించగా రూ. 58,370 ఆదాయం వచ్చినట్లు దేవాదాయ ఇన్స్ స్పెక్టర్ సుజాత, మేనేజర్ రాజ్‌కుమార్ తెలిపారు. అమ్మవారి చీరలను భక్తులు పవిత్రంగా భావిస్తారు ఈ చీరలను పొందటానికి భక్తులు ఉదయం 9గంటల వరకు దేవాలయానికి చేరుకున్నారు. మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ అమ్మవారి చీరలను కొనుగోలుచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహాలక్ష్మి అమ్మవారి కృపతో అందరు



సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవాలయం చైర్మన్ మార్వాక చంద్రకళ రమేశ్, డైరక్టర్లు పోతరాజు వెంకటలక్ష్మి సమ్మయ్య, బత్తుల విజయలక్ష్మి, కాయితోజు సమ్మయ్య, బడికెల శ్రీనివాస్,జూనియర్ అసిస్టెంట్ బెజ్జా ల రవికిరణ్ పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెకు గద్దలపల్లి సర్పంచ్ సంఘీభావం

మంథని రూరల్ - ప్రభాతవార్త

తమ సమస్యల కోసం గ్రామపంచాయితీ కార్మికులు గత 34రోజుల నుండి చేస్తున్న సమ్మెకు మండలంలోని గద్దలపల్లి గ్రామపంచాయతీ పాలకవర్గం, ఎంపిటిసి మంగళవారం సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బుద్దార్థి రవి, ఎంపిటిసి తొంబురపు సుజాత తిరుపతితో పాటు వార్డు సభ్యుల గ్రామపంచాయితీ కార్మికుల ఉద్యమనిధి కింద రూ.7,000ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే పంచాయతీ కార్మికుల సమ్మెను విరమింప చేయాలని వారి సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ పనునూటి రాజేందర్, వార్డు సభ్యులు కట్టెకోల సమ్మయ్య, సంజీవ్, కాసు సుజాత, కూర్మశెట్టి విజయ, గంగుల నరేశ్, తొంబరపు మధూకర్, కొయ్యల దేవేందర్, అక్కపాక సమత



సదయ్య, గ్రామపంచాయితీ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు అశోక్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

# పార్టీకి నిబద్ధతతో పనిచేసే ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుంది

## బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యుడు సునీల్‌రెడ్డి

మంథని - ప్రభాతవార్త

భారతీయ జనతాపార్టీ కోసం క్రమశిక్షణతో నిబద్ధతతో పనిచేసే ప్రతి కార్యకర్తకు పార్టీలో సముచిత స్థానం ఉంటుందని ప్రతి ఒక్కరు పార్టీ అభివృద్ధి కోసం కృషిచేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చందుపట్ల సునీల్‌రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధిగా నియమితులైన పోతరవేణ క్రాంతికుమార్‌ను ఆయన సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంథని నియోజకవర్గంలో రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి జెండా ఎగురవేయటానికి ప్రతి ఒక్క కార్యకర్త అంకితభావంతో కృషిచేయాలని ఆయన అన్నారు. జిల్లా అధికార ప్రతినిధిగా నియమితులైన క్రాంతి రాబోయే రోజుల్లో పార్టీ అభివృద్ధికి మరింత సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి కోకన్వీనర్ నాంపల్లి రమేశ్, బిఎస్‌పి నియోజవర్గం



ఇంఛార్జీ చిలువేరు సతీష్, మండల అధ్యక్షుడు రాజేందర్, పట్టణ అధ్యక్షుడు బూడిద తిరుపతి, సీనియర్ నాయకుడు కొండపాక సత్యప్రకాశ్, ఎడ్ల సదాశివ్, సబ్బని సంతోష్, బూడిద రాజు, హరీష్, జనగామ సంతోష్, సదానందం, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# తిమ్మాపూర్, నర్సింగాపూర్ గ్రామాల్లో కేంద్ర బృందం పర్యటన

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలం తిమ్మాపూర్, నర్సింగాపూర్ గ్రామాల్లో మంగళవారం స్వచ్ఛ సర్వేక్షన్, కేంద్ర బృందం సభ్యులు పర్యటించారు. కేంద్ర బృందం సభ్యులు నరేంద్ర, హయత్ బృందం రెండు గ్రామాల్లో ఇంకుడు గుంతల నిర్మాణం, తడి పొడి చెత్త సేకరణ, పచ్చదనం, పరిశుభ్రత, మరుగుదొడ్ల నిర్వహణ, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలను సందర్శించారు. స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా ముందు వరుసలో ఉండగా, ఇందులో భాగంగా తిమ్మాపూర్, నర్సింగాపూర్ గ్రామాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రవీందర్, ఎంపివో ప్రదీప్, గ్రామ సర్పంచ్‌లు అట్టపల్లి రమ్య, రాపల్లి గంగాధర్, పంచాయతీ




కార్యదర్శులు సందీప్, కళాజ్యోతి తదితరులు పాల్గొన్నారు. అనంతరం కేంద్ర బృంద సభ్యులను సన్మానించారు.

# మృతుల కుటుంబాలకు కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుని పరామర్శ

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం కుందనపల్లి ఐటిసి ఏరియాకు చెందిన కనకయ్య అనారోగ్యంతో మరణించగా, రామగుండం రైల్వే స్టేషన్ ఏరియాకు చెందిన షబ్బీర్ అనారోగ్యంతో మృతి చెందగా, వారి పార్థివ దేహాలను కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ మంగళవారం సందర్శించి, నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అదేవిధంగా మక్కాన్‌సింగ్ అనుచరుడు అల్లి శంకర్ తండ్రి అనారోగ్యంతో బాధ పడుతుండగా, ఆయనను కూడా మక్కాన్‌సింగ్ పరామర్శించారు. ఆయన వెంట కాంగ్రెస్



కార్పొరేటర్ ఎండి.ముస్తాఫాతోపాటు పలువురు పాల్గొన్నారు.

# మంథని వార్త

# మరోసారి బిఆర్ఎస్ పార్టీని ఆదరించండి




మంథని - ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి పరుస్తూ దేశానికే ఆదర్శంగా నిలిపి ముఖ్యమంత్రి కెసిఆర్‌నుబిఆర్‌ఎస్‌పార్టీనిప్రజలు ఆదరించి మరోసారి అవకాశం కలి ్పంచాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కాటారం సింగిల్‌విండో చైర్మన్ చలానారాయణరెడ్డిఅన్నారు. మంగళవారం మంథనినియోజకవర్గంలోని కాటారం మండలంలో గడపగడపకు పాదయాత్రలోభాగంగాఆయన రాపెల్లి కోట, ఎన్కేపల్లి, కిష్టారావుపేట గ్రామాల్లో ఇల్లిల్లు పాదయాత్రద్వార తిరిగారు. ఈ సందర్భంగా పలువురి పరామర్శించివారికిఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు గ్రామాల్లోని గడప గడపకు వెళ్లి బిఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. అదేవిధంగా వచ్చే ఎన్నికల్లో కెసిఆర్‌ను ఆశీర్వదించాలని ఆయనకోరారు. ముఖ్యమంత్రికెసిఆర్ అభివృద్ధి సంక్షేమం రెండు సమానంగా చేస్తున్నాడని గృహలక్ష్మి పథకం ద్వార మహిళలకు ఎంతో న్యాయంజరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబసభ్యులను పరామర్శించిన చల్లా

మంథని రూరల్ - ప్రభాతవార్త



మండలంలోని విలోచవరం గ్రామానికి చెందిన మీసాల నర్సయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా మంగళవారం ఆయన దశదినకర్మ రోజున బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కాటారం సింగిల్‌విండో చైర్మన్ చల్లా నారాయణరెడ్డి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు ఆర్పించారు ఆయన వెంట రామగిరి ఎంపిపి ఆరెల్లి దేవక్క కొమురయ్యగౌడ్, ఎక్లాస్‌పూర్ సర్పంచ్ చెన్నవేన సదానందం, బొంకురి పోషం, మాజీ జడ్పీటీసీ దుర్గం మల్లయ్య, జాడి శ్రీశైలం, సంపత్, డోలీ ఆర్జయ్య, మల్లేశ్ యాదవ్, సాయిరెడ్డి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## హరితహారం ద్వార సంపద వనాలు పెంచాలి

మంథని రూరల్ - ప్రభాతవార్త



హరితహారం ద్వార గ్రామాల్లో సంపద మొక్కలను విరివిరిగా పెంచాలాని మరిన్ని అనువైన స్థలాల్లో మొక్కలను పెంచేవిధంగా స్తానిక సంస్థల అధికారులు చర్యలు తీసుకోవాలని పెద్దపల్లి జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ అన్నారు. మంగళవారం మంథని మండలం సిరిపుంర, గుంజపడుగు, ఉప్పట్ల బ్యారేజీ,పంప్‌హౌజ్ అవరణలో హరిత హారంలో భాగంగా నాటిన సంపద వనాలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షాకాంలో మరిన్ని మొక్కలు నాటటానికి5 అటవీశాఖతో పాటు స్థానిక సంస్థల అధికారులు అనువైన స్థలాలను చూడాలన్నారు. అదేవిదంగా నాటిన ప్రతిమొక్కను బతికించే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీధర్, జిల్లా అటవీ అధికారి శివయ్య, మంథని ఎంపిడివో రమేష్, ఎఫ్ఆర్ఓ, సిరిపురం బ్యారేజ్ ఇంజనీరింగ్ అధికారులు, ఉపాదిహామి ఏపవో సదానందంతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

# సకాలంలో సిఎంఆర్ రైస్ డెలివరీ పూర్తి చేయాలి

## - అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

సకాలంలో సిఎంఆర్ రైస్ డెలివరీ పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ శ్యాంప్రసాద్ లాల్ సిఎంఆర్ డెలివరీపై సంబంధిత అధికారులు, రైస్ మిల్లర్లతో సమీక్షించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రైస్ మిల్లర్లు సకాలంలో సిఎంఆర్ పూర్తి చేయాలని, ఖరీఫ్ 21-22, రబీ 2021-22 సిఎంఆర్ త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. అలాగే ఖరీఫ్ 2022-23నకు సంబంధించి సిఎంఆర్ గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. నిర్దేశిత సమయంలో లక్ష్యాలను పూర్తి చేయని రైస్ మిల్లులపై తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైస్ మిల్లులు పూర్తి సామర్థ్యం మేర నిర్వహించి, రైస్ ఉత్పత్తిలో వేగం పెంచి లక్ష్యం మేరకు సిఎంఆర్ రైస్ డెలివరీ చేయాలని సూచించారు. రైస్ మిల్లర్లు సైతం నిబంధనల మేరకు నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ రైస్ డెలివరీ చేయాలని



సూచించారు. జిల్లాలో ఖరీఫ్ పంటకు సంబంధించి ఇప్పటి వరకు మిల్లింగ్ ప్రారంభించని రైస్ మిల్లర్లతో మిల్లుల వారీగా చర్చిస్తూ త్వరితగతిన ప్రారంభించి, రైస్ డెలివరీ ప్రక్రియ ప్రారంభించాలని ఆయన ఆదేశించారు. సమావేశంలో జిల్లా మెనేజర్ సివిల్ సప్లై శ్రీకాంత్, సివిల్ సప్లా డిప్యూటీ తహశీల్దార్లు, మిల్లర్లు, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

# పెద్దపల్లి పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతాం

## - మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ దాసరి మమతా రెడ్డి

పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లి పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతామని మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ దాసరి మమతా రెడ్డి అన్నారు. పెద్దపల్లి పట్టణంలోని అమర్ నగర్ చౌరస్తా నుంచి పెద్ద మజీద్ వరకు 83లక్షల 55వేల రూపాయల టిఎఫ్ఐడిసి నిధుల దద్వారా బిటి రోడ్డు, డ్రైనేజీ పనులను చైర్ పర్సన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణంలో టిఎఫ్ఐడిసి నిధులు 9 కోట్ల రూపాయలతో ప్రభుత్వ ఆసుపత్రి నుంచి కాలేజీ రోడ్డు మీదుగా అమర్ నగర్ వరకు, అమర్ నగర్ నుంచి విజయ ఆసుపత్రి వరకు, కమాన్ నుంచి శుభాష్ విగ్రహం వరకు ఇలా అన్ని బిటి రోడ్లను వేయడం జరిగిందని, రానున్న రోజుల్లో ముఖ్యమైన కూడళ్లలో సుందరీకరించడం జరుగుతుందని అన్నారు. అలాగే పెద్దపల్లి పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి మాకు సహకరిస్తున్న మున్సిపల్ కౌన్సెల్ సభ్యులకు, అలాగే వెన్నంటే ఉండి మాకు సలహాలు ఇస్తున్న ఎమ్మెల్యే



దాసరి మనోహర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ఆకుల వెంకటేష్, వార్డు కౌన్సెలర్ దేవనంది రమాదేవి, కౌన్సెలర్లు పాగాల సోనీ, శ్రీకాంత్, షాహీదా, సబీర్ ఖాన్, కానుకుర్తి కార్తీక్, రెవెల్లి స్వామి, మున్సిపల్ ఏఈలు సతీష్, మనోహర్, వర్క్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

# గాయత్రిలో సైబర్ క్రైమ్, షీ టీంపై అవగాహన సదస్సు

పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని స్థానిక గాయత్రి డిగ్రీ, పిజి కళాశాలలో మంగళవారం పెద్దపల్లి టౌన్ ఎస్ఐ మహేందర్ ఆధ్వర్యంలో షీటీం, సైబర్ క్రైమ్స్ పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువత చాలా మంది ముబైల్ ఫోన్ వాడుతున్నారని, ఫేసుబుక్, ట్విట్టర్, వాట్సప్, ఇన్స్టా గ్రామ్ ద్వారా మెసేజ్ ఛాటింగ్, ఫొటోస్ షేర్ చేయడం జరుగుతుందని, వీటిని ఆసరాగా చేసుకొని అనేక మంది సైబర్ నేరగాళ్లు ఫొటోస్ మార్ఫింగ్ చేయడం, అనేక రకాలుగా మహిళలను ఫ్రెండ్షిప్ పేరుతో మోసం చేయడం, వేధించడం ఎలా జరుగుతున్నాయో తెలియజేశారు. వాటి భారీన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, వాటి భారీన పడ్డప్పుడు పోలీసులను సంప్రదించాలని, సైబర్ క్రైమ్, డయల్ 100కు వీటిపై సమాచారం అందించాలని అన్నారు.




అదేవిధంగా షీ టీమ్ ఇన్‌ఛార్జి శ్రీలత పోకిరిల నుంచి ఎదురయ్యే సమస్యలను షీ టీం ద్వారా పరిష్కరించాలని, 1930 డయల్ చేసి సమాచారం అందించిన రక్షణ పొందాలని సూచించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ అల్లెంకి శ్రీనివాస్, ప్రిన్సిపాల్ జె.రవీందర్, లెక్చరర్స్ పాల్గొన్నారు.

## చట్ట సభలలో బిసి రిజర్వేషన్లు కల్పించాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పార్లమెంట్‌లో బిసిల రిజర్వేషన్ల బిల్లు పెట్టాలని దేశ రాజధాని ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జాతీయ బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నాలో జాతీయ బిసి సంఘం నాయకులు, మున్నూరు కాపు సంఘం యూత్ రాష్ట్ర కన్వీనర్ ఆకుల స్వామి వివేక్ పటేల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ధర్నాకు ముఖ్య అతిథులుగా హాజరైన బిసి జాతీయ నాయకులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య, ఎంపీ రాజ్య సభ బీద మస్తాన్రావుకు ఆయన శాలువాలు కప్పి సన్మానించారు. ఆకుల స్వామి వివేక్ పటేల్ వెంట పద్మశాలి డెవలప్‌మెంట్ ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోమటిపల్లి రాజేందర్ నేత, నాయకులు తాడూరి శ్రీమాన్, చొప్పరి సంతోష్, సురేష్, బిసి సంఘం నాయకులున్నారు.

## రిసోర్స్ పర్సన్‌కు సన్మానం

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలం తిమ్మాపూర్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా పని చేస్తున్న స్వరాజ్యలక్ష్మి జిల్లా రిసోర్స్ పర్సన్‌గా ఎంపిక కావడం పట్ల చందుర్తి మండల ఉపాధ్యాయులు మంగళవారం సన్మానించారు. చందుర్తి ఉన్నత పాఠశాలలో మంగళవారం జరిగిన చందుర్తి, రుద్రంగి మండలాల ఉపాధ్యాయుల ఎఫ్ఎల్ఎన్ శిక్షణ కార్యక్రమంలో స్వరాజ్యలక్ష్మిని ఘనంగా సన్మానించారు. గతంలో రాజ్యలక్ష్మి స్టేట్ రిసోర్స్ పర్సన్‌గా, గణిత పాఠ్య పుస్తకం వర్క్ షిట్ రూపకల్పనలలో పాల్గొన్నారు. ఇప్పుడు జిల్లా రిసోర్స్ పర్సన్‌గా గణితంలో జిల్లా స్థాయిలో ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడానికి హైదరాబాద్ ఎస్‌సిఇఆర్‌టి శిక్షణ తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆమెను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.తిరుపతి, సనుగుల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గుర్రం మల్లా రెడ్డి, వకృతి లక్ష్మినారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ధర్మపురి వార్త

## మృతి చెందిన హమాలీ కార్మికునికి ఘన నివాళి

గోదావరిఖని, ప్రభాతవార్త.



గోదావరిఖని కూరగాయల మార్కెట్‌లో హమాలీ కార్మికునిగా పని చేస్తున్న రంగు రమేష్ సోమవారం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ అకాల మృతి చెందాడు. మంగళవారం జిల్లా హమాలీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మృతి చెందిన హమాలీ కార్మికుడు రంగు రమేష్‌కు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. కార్యక్రమంలో జిల్లా హమాలీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు గౌస్, నాయకులు కండె లక్ష్మయ్య, గాలిపల్లి సతీష్, బండారి రవీందర్, ఎండి.జానిమియా, కౌటం రవీందర్, అనిల్, కొండ్ర రాములు, గొర్రె రాజయ్య తదితరులున్నారు.

## టార్పాలిన్ కవర్లు అందజేసిన నల్ల ఫౌండేషన్ సభ్యులు

పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లి నియోజక వర్గంలోని రాగినేడు గ్రామంలో గత కొన్ని రోజుల క్రితం పడ్డ వర్షాల వల్ల తీవ్ర ఇబ్బందులకు గురై గుడిసెలు కూలి, రేకులకు చిద్రాలు పడటంతో వారి పరిస్థితిని తెలుసుకున్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, నల్ల ఫౌండేషన్ వ్యవస్థాపకులు నల్ల మనోహర్ రెడ్డి ఆదేశాల మేరకు ఫౌండేషన్ సభ్యులు మంగళవారం గ్రామాన్ని సందర్శించి, పలు కుటుంబాలకు టార్పాలిన్ కవర్లు అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు నల్ల మనోహర్ రెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్తులు, యువకులు, నల్ల ఫౌండేషన్ సభ్యులున్నారు.



## అధికార పార్టీ కార్యకర్తలకే బిసి బంధు

చందుర్తి, ప్రభాతవార్త.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బిసి బంధు పథకం అధికార పార్టీ నాయకుల కుటుంబ సభ్యులకు, కార్యకర్తలకు మాత్రమే లబ్ధి చేకూరుతుందని జోగాపూర్ ఎంపిటిసి మ్యాకల గణేష్ అన్నారు. చందుర్తి మండలంలో బిసి బంధు పూర్తిగా ఏకపక్షంగా నిర్ణయించడం జరిగిందని మంగళవారం ప్రకటించి బిసి బంధును చూస్తే అర్థమవుతుందని అన్నారు. ఇందులో బిఆర్ఎస్ పార్టీలో కొనసాగుతున్న బిసిలకే మండల పరిషత్ అధికారులు, అధికార పార్టీ ప్రజాప్రతినిధులు కొమ్ము కాసినట్లు కనిపించిందని అన్నారు. రానున్న ఎన్నికల్లో పార్టీ కార్యకర్తలు ఎన్నికల్లో పని చేసేందుకు ఈ పథకాన్ని అందజేశారని అన్నారు. ఇప్పటికైనా మిగతా బిసి కులస్థులు దీన్ని గ్రహించి అధిక పార్టీ నాయకులను నిలదీయాలని అన్నారు.



## ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలి

చందుర్తి, ప్రభాతవార్త.



తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని కోరుతూ రెండవ ఎఎన్ఎంలు మంగళవారం చందుర్తి ప్రభుత్వ ఆసుపత్రి ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా కాంట్రాక్ట్ పద్ధతిలో ఉద్యోగాలు చేస్తున్నామని, ఇప్పటి వరకు ప్రభుత్వం రెగ్యూలర్ చేయకపోవడం శోచనీయమని అన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి కెసిఆర్ స్పందించి తమ ఉద్యోగాలను రెగ్యూలర్ చేయాలని అన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎంలు క్రిష్ణవేణి, రాజేశ్వరీ, వజ్ర, విజయ, రమాదేవి, పద్మ, కవిత, రజిత, జ్యోతి తదితరులున్నారు.

# సిరిసిల్ల గుడిసె లేని నియోజకవర్గం కావాలి

- పార్టీలకు అతీతంగా నిరుపేదలకు గృహలక్ష్మి ఇండ్లను ఇవ్వాలి
- గ్రామాల వారిగా స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు టీంవర్క్‌గా పని చేయాలి
- బివైనగర్, సుందరయ్యనగర్, పద్మనగర్‌లలో 4 వేల 200 మందికి పట్టాలు
- సిరిసిల్లకు వరద ముంపు లేకుండ శాశ్వత ఫ్లడ్ మేనేజ్మెంట్ చేస్తాం
- రాష్ట్ర మున్సిపల్, ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామరావు



**సిరిసిల్ల బ్యూరో, ఆగస్ట్ 08, ప్రభాతవార్త :**
పార్టీలకు అతీతంగా ఇండ్లు లేని పేదలకు గృహలక్ష్మి పథకం కింద ఇండ్లను మంజూరుకు అధికారులు, ప్రజా ప్రతినిధులు ఒక టీం వర్క్‌గా పని చేయాలని రాష్ట్ర మున్సిపల్, ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామరావు అన్నారు. మంగళవారం సాయంత్రం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం స్టేట్ చాంబర్‌లో గృహలక్ష్మి పథకంపై ఎంపిపీలు, జడ్పీటిసీలు, కౌన్సిలర్లు, సెస్ డైరెక్టర్‌లు, జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో ఇంటింటా సర్వే చేస్తే 2,800 మంది ఇండ్లు లేని పేదలు ఉన్నట్లు తేలిందన్నారు. వారిలో ఇప్పటి వరకు 2 వేల మందికి డబుల్ బెడ్ రూం ఇండ్లను మంజూరు చేశామన్నారు. గృహలక్ష్మి పథకం కింద నియోజకవర్గంకు 3 వేల చొప్పున ఇండ్లు ఇప్పటికే మంజూరు అయినందున స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు ఒక టీంవర్క్‌గా జిల్లాలోని అన్ని గ్రామాల్లో క్షేత్ర స్థాయిలో పరిశీలించి పూరి గుడిసెల్లో నివాసం ఉంటున్న వారిని గుర్తించి ఇండ్లను మంజూరు చేయించాలని తెలిపారు. గుడిసెల్లో నివసిస్తున్న వారికి, శిథిలావస్థలో ఇండ్లున్న వారికి ఇండ్ల మంజూరులో ప్రథమ ప్రాధాన్యం ఇవ్వలన్నారు. ఇప్పటికే ప్రభుత్వ పథకాలు లబ్ది చేకూరిన వారికితదుపరి ఇండ్లను కేటాయించాలని మంత్రి చెప్పారు. అలాగే 40 రోజుల్లో రుణమాఫీ ప్రక్రియను కూడ ప్రభుత్వం పూర్తి చేయనుందని కెటిఆర్ వివరించారు. పట్టణంలోని బివైనగర్, సుందరయ్యనగర్, పద్మనగర్‌లలో పొజిషన్‌లో ఉన్న 4 వేల 200 మందికి రిజిస్ట్రేషన్ అయి బ్యాంక్‌లోన్‌లు వచ్చేలా పట్టాలు అందజేస్తామని తెలిపారు. ఈ నెల 15వ తేదిలోగా దీనికి సంబందించి ప్రభుత్వం జిఓ జారీ అయ్యేలా చూస్తానని మంత్రి తెలిపారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో రెండో విడతలో గుంట భూమి లేని వారికి దళితబందు పథకం కింద యూనిట్‌లను మంజూరు చేయాలని మంత్రి తెలిపారు. సిరిసిల్లకు వరద ముప్పు లేకుండ శాశ్వత ఫ్లడ్ మేనేజ్మెంట్ ప్రక్రియ చేస్తామని, ఇందుకోసం ఈఎన్‌సిచే క్షేత్ర అద్యయనం చేసి ఆ దిశగా డిజైన్ చేపిస్తామని చెప్పారు. సిరిసిల్ల పట్టణం శ్రీనగర్ కాలనీలో వరద ముంపు లేకుండ చూసేందుకు పది కోట్ల రూపాయలను ప్రత్యేకంగా మంజూరు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఎంపిపిలు, జడ్పీటిసీలు, కౌన్సిలర్లు, సెస్ డైరెక్టర్‌లు ప్రభుత్వ పథకాలపై క్షేత్రస్థాయిలో విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి, వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు, టెక్స్‌టైల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ గూడూరి ప్రవీణ్, టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, మున్సిపల్ చైర్‌పర్సన్‌లు జిందం కళా చక్రపాణి, రామతీర్థపు మాదవి, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, సెస్ చైర్మన్ చిక్కాల రామరావు తదితరులు పాల్గొన్నారు.



## వేములవాడలో పలు అభివృద్ధి పథకాలను ప్రారంభించిన మంత్రి కేటిఆర్, ఎమ్మెల్యే రమేష్‌బాబు

**వేములవాడటౌన్, ప్రభాతవార్త :**
వేములవాడ మున్సిపల్ పరిధిలో చేసిన పలు అభివృద్ది పనులను మంగళవారం రోజున మంత్రి కేటిఆర్, వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతితో కలిసి ప్రారంభించారు. మొదట వేములవాడ పట్టణంలోని నంది కమాన్ జంక్షన్‌ను మంత్రి ప్రారంభించారు. అనంతరం చింతల్‌తాన గ్రామంలో 42 డబుల్ బెడ్‌రూం ఇండ్ల పత్రాలను లబ్ధిదారులకు అందించారు. ఏరియా ఆసుపత్రిలో డయాలసిస్ సెంటర్, డిఈఐసి సెంటర్, మాతృసేవా కేంద్రాలను, హాస్పిటల్ ఆవరణలో ఏర్పాటు చ ఏసిన బయోగ్యాస్ ప్లాంట్‌ను ప్రారంభించారు. అలాగే మూలవాగు బండ్ పార్ క్, మహాలక్ష్మి అమ్మవారి ఆలయం సమీపంలోని మిషన్ భగీరథ కార్యక్రమాన్ని, మూలవాగు వద్ద అత్యాధునిక హంగులతో ఏర్పాటు చేసిన వాకింగ్ ట్రాక్‌ను, శ్యామకుంటలో కూరగాయల మార్కెట్‌ను ప్రారంభించారు. అనంతరం గుడి చెరువు అభివృద్ధి పనులకు, బద్దిపోచమ్మ ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. భక్తుల సౌకర్యార్థం 100 గదుల కాంప్లెక్స్ నిర్మాణానికి మంత్రి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి కేటిఆర్ స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులకు అభివృద్ధి పనులపై దిశానిర్దేశం చేశారు. వేములవాడ ఏరియా ఆసుపత్రిలో రోగులకు మెరుగైన సేవలు అందేలా ప్రజాప్రతినిధులు పర్యవేక్షణ చేయాలన్నారు. పెండింగ్ పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ అరుణ, మున్సిపల్ చైర్‌పర్సన్ మాధవి, జిల్లా అదనపు కలెక్టర్ బి.సత్యప్రసాద్, ఎన్.ఖీమ్యానాయక్, ఆర్డీవో మధుసూదన్, ఆలయ కార్యనిర్వహణాధికారి కృష్ణప్రసాద్‌తో పాటు నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## హామీలను నెరవేర్చడంలో బిఆర్ఎస్ విఫలం

పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

**ధర్మపురి, ప్రభాతవార్త :**
రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో బిఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు. ధర్మపురి నియోజకవర్గ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో మంగళవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వివిధ పార్టీలకు చెందిన యువకులు కాంగ్రెస్‌పార్టీలో చేరగా జీవన్‌రెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీ జిల్లో అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ పార్టీ కండువా కప్పి వారిని తమ పార్టీలోకి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జీవన్‌రెడ్డి మాట్లాడుతూ నిరుద్యోగ యువకులకు ప్రభుత్వం రూ.3016 ఉద్యోగ భృతి కల్పిస్తామని హామీ ఇచ్చి ఇంత వరకు అమలు చేయలేదని విమర్శించారు. సొంత స్థలం ఉండి ఇల్లు లేని వారికి 2014లోనే ఇల్లు నిర్మాణం కోసం రూ.5 లక్షలు ఇస్తామని ప్రకటించి ఏ ఒక్కరికి ఇవ్వకుండా మళ్లీ గృహలక్ష్మి పేరుతో రూ.3 లక్షలు ఇస్తామని చెప్పడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ధర్మపురిలోని గోదావరి నీటిని హైదరాబాద్‌కు తరలిస్తుంటే ధర్మపురి ప్రజలు నీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఒక మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న ధర్మపురిలో కనీసం బస్సు డిపో ఏర్పడలేదని, అలాగే పాలిటెక్నిక్ కళాశాల, ఐటీ కళాశాల సైతం ఏర్పాటు చేయలేదని విమర్శించారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు సంగనబట్ల దినేష్, నిశాంత్‌రెడ్డి, రాములుగౌడ్, సుభాష్, శ్రీనివాస్, శైలేంధర్‌రెడ్డి పాల్గొన్నారు.

## గుడి చెరువు అభివృద్ధి, సుందరీకరణ పనులను బతుకమ్మ పండుగలోగా పూర్తి చేయాలి


- నిదులకు కొరత లేదు, మూడు షిఫ్టులలో పనులు చేయాలి
- వేములవాడ ఏరియా ఆసుపత్రిలో రోగులకు మెరుగైన సేవలు అందేలా ప్రజా ప్రతినిధులు పర్యవేక్షణ చేయాలి
- మంత్రి తారకరామారావు



**వేములవాడ ప్రభాతవార్త:**
గుడి చెరువు అభివృద్ధి సుందరీకరణ పనులను బతుకమ్మ పండుగలోగా పూర్తి చేయాలని రాష్ట్ర మంత్రి కె. తారకరామారావు ఇంజనీరింగ్ అధికారులను అదేశించారు. అవసరమైన నిధులను మంజూరు చేస్తామని, మూడు షిఫ్టులలో మిషన్ మోడ్‌లో పనులు చెపట్టాలని అన్నారు. మంగళవారం మంత్రి కెటిఆర్ వేములవాడ నియోజక వర్గంలో వేములవాడ నియోజక వర్గ ఎమ్మెల్యే రమేష్‌బాబు, జిల్లా ప్రజా పరిషత్ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణారాఘవరెడ్డి, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి స్థానిక మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాదవిలతో కలిసి ప్రభుత్వం చెపట్టిన పలు అభివృద్ది కార్యక్రమాలను ప్రారంభించారు. పట్టణంలోని నందికమాన్ జంక్షన్‌ను మంత్రి ప్రారంభిం చారు. అనంతరం చింతలతండా గ్రామ పంచాయితిలో 42 డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల పత్రాలను లబ్దిదారులకు అందజేశారు. జిల్లా దవాఖానలో డయాలసీస్ సెంటర్, డిఈఐసీ సెంటర్, మాతృసేవా కేంద్రాలను, హస్పిటల్ ఆవరణలో ఏర్పాటు చేసిన బయోగ్యాస్ ప్లాంటును ప్రారంభించారు. మూలవాగు బండ్ పార్క్, మహలక్ష్మి అమ్మవారి ఆలయం సమీపంలో మిషన్ భగీరథ కార్యక్రమాన్ని మూల వాగువద్ద అత్యధునిక హంగులతో ఏర్పాటు చేసిన వాకింగ్ ట్రాక్‌ను, శ్యామకుంట జంక్షన్ వద్ద కూరగాయల మార్కెట్‌ను ప్రారంభించారు. ఆ వెంటనే గుడి చెరువు అభివృద్ధి పనులకు బద్ది పోచ మ్మ ఆలయం అభివృద్ధి పనులకు శంకు స్థాపన చేశారు. భక్తుల సౌకర్యార్థం 100 గదుల కాంప్లెక్స్ నిర్మాణానికి మంత్రి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి తారకరామారావు స్థానిక ప్రజా ప్రతినిధులు అధికారులకు దిశా నిర్దేశం చేశారు. వేముల వాడ ఏరియా ఆసుపత్రిలో రోగులకు మెరుగైన సేవలు అందేలా ప్రజా ప్రతినిధులు పర్యవేక్షణ చేయాలనిఅన్నారు. పెండింగ్ పనులను సాద్యమైనంత త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పవర్‌లూమ్, టెక్స్‌టైల్స్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మెన్ గూడూరి ప్రవీన్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ ఆకునూరి శంకరయ్య, జిల్లా అదనపు కలెక్టర్‌లు బి. సత్యప్రసాద్, ఎన్‌ఖీమ్యానాయక్, ఆర్డీఓ మదుసుదన్, ఆలయ కార్య నిర్వహాణాధికారి కృష్ణప్రసాద్ పాల్గొన్నారు.

## కళ్ల కలక.. కలవరపెడుతోంది..!

- వ్యాప్తి చెందుతున్న వ్యాధి లక్షణాలు
- 10 రోజుల నుంచి ఒకరి నుంచి మరోకరి వ్యాప్తి
- వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉన్న వారిలో ఎక్కువగా లక్షణాలు
- శుభ్రత పాటించాలంటున్న వైద్యులు



**కోనరావుపేట, ప్రభాతవార్త**
ప్రతి వానకాలం సీజన్ ప్రారంభంలో సంభవించే వాతవరణంలో కలిగే మార్పులతో కళ్లకలక కలవరపెడుతోంది. గత మూడేళ్లలో అంతగా ప్రభావం చూపని కళ్లకలక ఈ సీజన్‌లో మాత్రం ఎక్కవగా వ్యాప్తి చెందుతోంది. దీంతో ప్రజల్లో ఈ లక్షణాలు కనిపించడంతో ఇబ్బందులు పడుతున్నారు. కానీ కళ్లకలకతో భయపాడిల్సిన పని లేదని, బ్యాక్టిరియా, వైరస్, అలర్జీలతో ఇది వ్యాప్తి చెందుతోందనీ వైద్యులు అభిప్రాయం పడుతన్నారు. వ్యాధి నిరోధ శక్తి తక్కువగా ఉండేవారిలోనే ఎక్కువగా ఈ లక్షణాలు ఎక్కువగా కనిపిస్తున్నాయని వైద్యులు పేర్కొంటున్నారు. కోనరావుపేట మండలంలోని సుద్దాల, పల్లిమక్త, నాగారం, రామన్నపేట గ్రామాల్లో ఈ లక్షణాలు పలువురిని కలవరపెడు తోంది. గత పది రోజులుగా లక్షణాలు ఒకరి నుంచి మరోకరి వ్యాప్తి ప్రబలుతోంది. కళ్లు ఎర్రబడడం, కళ్లలోంచి నీరు కారడంతో పాటు కంటి రెప్పలు వాపు, కళ్లకు ఊసులు కదుతూ నొప్పి, దురద లాంటి లక్షణాలు కనబడుతుంటాయి. కాగా లక్షణాలు కలిగిన వ్యక్తులు బయటకు వెళ్లకు ఒడా కళ్ల అద్దాలు పెట్టుకోవాలని, వారికి మిగితా వారు కొద్దిగా దూరంగా ఉండడం మంచింది. ఎందుకంటే వారి నుంచి తొందరగా వ్యాప్తి చెందే ఆవకాశం ఉంది. అంతేకాకుండా వారి ఉపయోగించిన వస్తువులు తాకడం, వాడడం లాంటి చేయరాదని మండల వైద్యాధికారి వేణు తెలిపారు. కాచి చల్లార్చిన నీటితో కళ్లను తుడుచు కోవాలని, చేతులను తరచూ శుభ్రపరుచుకోవడంతో పాటు ఉతికిన బట్టలను మాత్రమే ధరించాలి. ఇది సాధరణమైనప్పటికి జబ్బు అయిన మొదట్లోనే కంటి వైద్య నిపుణులను సంప్రదించాలని సూచిస్తున్నారు. ఏదిఏమైనా కళ్ల కలకల పై వైద్యాధికారులు ప్రజల్లో అవగహన కల్పించేందుకు కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.